దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 97 | ది.13-6-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## రేపటి సీఎం చంద్రబాబు విశాఖ టూర్ రద్దు

● అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో కార్యక్రమాలు రద్దుకు నిర్ణయం..

**అమరావతి,జూన్ 12 (వార్తాప్రభ) :** రేపు ఉదయం విశాఖలో నిర్వహిస్తున్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దు అయింది. అలాగే ప్రమాదం కారణంగా రేపటికి వాయిదా పడిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కూడా రద్దు అయింది.

# ఘోర విమాన ప్రమాదం..

## 317 మంది మృతి..?

### అహ్మదాబాద్ లో కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం..ఇద్దరు సినీ స్టార్స్..!?




**ఎప్పుడు ప్రశాంతంగా ఉండే అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డింది. గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ లో అతి ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ దగ్గరలోని మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో ఒక్కసారిగా అక్కడ పరిస్థితి అల్లకల్లోలంగా మారిపోయింది. వెంటనే అలెర్ట్ అయిన సిబ్బంది ..ఫైర్ ఇంజెన్స్ ని పిలిపించి మంటలు ఆర్పేందుకు ట్రై చేస్తున్నారు.అందుతున్న సమాచారం ప్రకారం విమానంలో దాదాపు 175 నుంచి 242 మందికి పైగానే ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాదు . విమాన ప్రమాదంలో పలువురు విమాన పడిన చోట ప్రమాదంలో మొత్తం 317 మంది మృతి చెందినట్లు అధికారిక సమాచారం.**

**అహ్మదాబాద్,జూన్ 12 (వార్తాప్రభ) :** విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఇప్పటికీ అందరి మృతదేహాలను వెలికితీయలేక పోయారు. అహ్మదాబాద్ మేఘాణీనగర్‌లోని అతుల్యం ఫ్లాట్లలో నివసిస్తున్న 75 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ ఫ్లాట్లలో మూడు భవనాలు (సివిల్ హాస్పిటల్ , స్టాఫ్ క్వార్టర్స్) ఉన్నాయి. మొత్తం 94 ఫ్లాట్లలో సుమారుగా 200 మంది నివాసం ఉంటున్నారని సివిల్ హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం సివిల్ హాస్పిటల్‌లోని C7, C8, B2, B7 వార్డుల్లో వైద్య బృందాలు సుమారుగా 40 మంది గాయపడిన బాధితులకు చికిత్స అందిస్తున్నాయి. వీరిలో కొంతమంది ఎంబీబీఎస్ విద్యార్థులు కూడా ఉన్నారు. ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాదు గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపాని కూడా ఇదే ఎయిర్ ఇండియా విమానంలో ఉన్నారు అంటూ జాతీయ మీడియా చెబుతుంది. గతంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ విమాన ప్రమాదాన్నీ ఎదురుకున్నారు. విజయ్ రూపానీ 2016 నుండి 2021 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇంక ఇద్దరు సినీ స్టార్స్ కూడా ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.ఎయిర్ ఇండియా కి చెందిన AI 171 విమానం అహమ్మదాబాద్ నుంచి లండన్ కి బయలుదేరింది. ఎప్పటి లాగే టెక్నికల్ గా అన్ని చెక్ చేసుకుని కరెక్ట్ గా క్లియరెన్స్ వచ్చాకనే టేకాఫ్ అయ్యింది. కానీ రన్వే పైనుంచి టేక్ ఆఫ్ అయిన తర్వాత ఆకాశంలో కొద్ది దూరం వెళ్ళాక విమానం ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. దీంతో విమానం కూలిన పరిసర ప్రాంతాలలో భారీ పేలుడు వల్ల భారీగా పొగలు కొమ్ముకున్నాయి. విమానం వెనుక భాగం చెట్టుని ఢీకొనడం ద్వారానే ఈ ప్రమాదం జరిగింది అంటున్నారు. మరిన్ని మానాలు ఉండవచ్చు అని జాతీయ మీడియాపై పేర్కొంటుంది.

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ..

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం (జూన్ 12) ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది.

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విమాన ప్రమాదంలో పెద్దసంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయం

### అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం %-% టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇది.




## 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం

● గత ప్రభుత్వం కంటే 24.65 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం ● రూ.10,091 కోట్లు ఖర్చు.. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తాం. ● రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు ● ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు ● నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు... అల్లర్లకు పాల్పడితే ఇక ఉపేక్షించను ● -మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి, జూన్ 12 (వార్తాప్రభ) :** 'ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నాం. నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీల్లో ఈ పథకం కీలకమైంది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,091 కోట్లు తల్లికి వందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ. 1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేస్తాం. తల్లికి వందనం పథకం.. అమ్మఒడి పథకానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చారు... మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వం కంటే 24,65,199 మందికి అదనంగా పథకం వర్తింపచేశాం. గత ప్రభుత్వం రూ. 5,540 కోట్లు ఇవ్వగా... మేం రూ. 8,745 కోట్లు జమ చేస్తున్నాం. వారికంటే రూ. 3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకున్నామని, స్కూలు అడ్మిషన్లు కాగానే వారికి కూడా డబ్బులు వేస్తామని వివరించారు. తల్లి లేని పిల్లలుంటే తండ్రి, సంరక్షులకు, అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామన్నారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో చదివే 76 వేల మందికి కూడా పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని చెప్పారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. దీనికోసం ఈ నెల 26 వరకు సమయం ఇస్తున్నామని, 30న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

**బలహీన వర్గాలకే అధిక లబ్ధి..** '67.27 లక్షల మంది విద్యార్థుల్లో 29.82 లక్షల మంది బీసీలు, 11.76 లక్షల మంది ఎస్సీలు, 4.26 లక్షల మంది ఎస్టీలు, 66.50 వేల మంది మైనార్టీలు, 8.44 లక్షల మంది ఈడబ్ల్యూసీ విద్యార్థులు ఉన్నారు. జనాభా సమతుల్యతలో భాగంగా ఇదొక ముందడుగు. ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్న విద్యార్థులు 18,55,760 మంది, ఒక కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉన్న విద్యార్థులు 29,10,644 మంది ఉన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు బిడ్డలు ఉన్న విద్యార్థులు 6,32,052 మంది ఉన్నారు. నలుగురు పిల్లలున్న తల్లులు 80,212 మంది ఉన్నారు. దక్షణ భారతదేశమంతా జనాభా తగ్గుతోంది. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువుంటే పోటీకి అనర్హులుగా చేయాల్సి వస్తుంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు..** 'అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏకు రెండు కళ్ల లాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని ఎలా బాగు చేస్తారని ఎంతోమంది అడిగారు. కష్టాలు వచ్చినప్పుడు కాడి పడేయడం కాదని అందరికీ స్పష్టంగా చెప్పాను.

**ఈనెల 20న అన్నదాత సుఖీభవ..** 'అన్నదాతా సుఖీభవ కింద రైతులకు ఏడాదిలో కేంద్రం ఇచ్చే ఆరు వేలతో కలిపి మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు ఖాతాల్లో వేస్తాం. ఈ పథకం కూడా ఈనెల 20న అమలు చేస్తాం. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది కేవలం రూ. 7,500 మాత్రమే. వాళ్లకు మాకు వ్యత్యాసం రూ. 6,500. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో లక్షా 29 వేల 178 మందికి రూ. 259 కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం లక్షా 9వేల 231 మందికి రూ. 109 కోట్లే ఇచ్చింది. మన ప్రభుత్వం 19 వేల 947 మందికి అదనంగా ఇచ్చి రూ. 150 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. పింఛన్లు కింద గత పాలకులు ఏడాదికి రూ. 21, 631 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ. 34 వేల కోట్లు ఇచ్చింది. రూ. 12,370 కోట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం. బటన్ నొక్కామని గొప్పలు చెప్పిన వారికి మేం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్థం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛను ఎలా ఇస్తారని విమర్శించారు.

## భారీ వర్షాలు వరదలపై అప్రమత్తంగా ఉండాలి

● వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు ● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూన్ 12 (వార్తాప్రభ) :** ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ , ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి , కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ %ఒ% బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు.

## విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి

**అమరావతి, జూన్ 12 (వార్తాప్రభ) :** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘానీ నగర్ సమీపంలో కుప్పకూలిన ఘటన దేశవ్యాప్తంగా షాక్‌కు గురిచేసింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ విమాన దుర్ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, తీవ్ర విచారానికి గురిచేసిందని తెలిపారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను. 242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం మేఘానీ నగర్ సమీపంలో కూలిపోవడం అత్యంత విషాదకరం" అని తెలిపారు."బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విపత్తులో ప్రభావితమైన ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను.

## విమాన ప్రమాదంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన మంత్రి పార్థసారథి

**నూజివీడు,జూన్ 12 (వార్తాప్రభ) :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన తనలో మాటలకందని విషాదాన్ని నింపిందన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు మంత్రి కొలుసు పార్థసారధి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా 35 మందికి పైగా మెడికల్ విద్యార్థులు అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం మరింత బాధాకరమన్నారు.విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపాని కి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు.అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్ బయలుదేరిన విమానం కొద్దిసేపటికే కూలిపోవడము, వైద్య కళాశాల వసతి భవనాలపై పడడం మహా విషాదానికి దారితీసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని విమానం మెడికల్ కాలేజీ భవనంపై కూలి మెడికోలు చనిపోవడం మరింత బాధను కలిగించిందన్నారు. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాననీ మంత్రి చెప్పారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్.

**హైదరాబాద్, జూన్ 12 (వార్తాప్రభ) :** తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 36 మంది అధికారులను బదిలీ చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేశ్ కుమార్‌ను బదిలీ చేసింది. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. టీజీ ఆయిల్ ఫెడ్ ఎండీగా జే శంకరయ్య, రిజిస్ట్రేషన్స్ అండ్స్ స్టాంప్స్ స్పెషల్ సెక్రెటరీగా రాజీవ్ గాంధీ హనుమంతును నియమించింది

శ్రీ కాళీకృష్ణ జై
శ్రీ సీతామహాలక్ష్మి జై
ఆహ్వానము
జగన్మాత శ్రీ సీతామహాలక్ష్మి సమేత రాజయోగి
అవతార్‌శ్రీశ్రీశ్రీ నిమ్మల వెంకట సుబ్బారావు
సిద్ధి సద్గురు మహారాజాయ నమో నమః
ఓం నమోకాళీకృష్ణ భగవాన్
శ్రీ సీతామహాలక్ష్మి అమ్మగారి
ఆరాధన కార్యక్రమము
ది.14-06-2025 శనివారం
ఉదయం 6.00 గం॥ ల నుండి సాయంత్రం 6.00 గం॥ల వరకు
పూజలు,భజన కార్యక్రమములు జరుగును.
కావున భక్తులకు తెలియపరచటమైనది.
శ్రీ కాళీకృష్ణ భగవాన్ ఆశ్రమం, విజయవాడ.

## హిందూ చైతన్య వేదిక కృష్ణాజిల్లా ఆర్థిక ప్రముఖ్ గా తోట హరిబాబు



**పెదన,జూన్ 12 (వార్తాప్రభ):** హిందూ చైతన్య వేదిక కృష్ణాజిల్లా ఆర్థిక ప్రముఖ్ గా తోట కోటేశ్వరనాథరావు ( హరిబాబు ) నియమితులయ్యారు. సహకార శాఖ విశ్రాంత ఉద్యోగి హరిబాబు కు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు గురువారం నాడు పైడమ్మ తల్లి దేవాలయంలో బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాదెళ్ల కోటేశ్వరరావు తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గురువిందగుంటలో సామూహిక అక్షరాభ్యాసం



**పెదన,జూన్ 12 (వార్తాప్రభ) :** పెదన మండలం గురువిందగుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోగురువారం నాడు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో బాలబాలికల చేత మండల పరిషత్ అధ్యక్షురాలు రాజులపాటి వాణి సర్పంచ్ పుట్టి ఊహ సరూపరాణి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పిట్ట కల్పవల్లి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యాడాది క్రితం ప్రారంభమైన సుపరిపాలన



**తిరువూరు,జూన్ 12 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న సందర్భంగా తిరువూరు పట్టణంలోని మధిర రోడ్డు సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు భారీ కేకును కట్ చేసి కూటమి నాయకులకు, కార్యకర్తల కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సరిగ్గా సంవత్సరం తిరువూరు ప్రజలు ఇచ్చిన తీర్పుతో మార్పు మొదలైంది గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పు చేస్తే దాని అధికమించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మొదలైంది తిరువూరు నియోజకవర్గం లో అభివృద్ధి చెబుతుంది దానికి నిదర్శనం నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాలలో 33 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాము జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అధికార ప్రజలు కట్టబెడితే ఆయన తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కాడు అభివృద్ధి చేయకపోవడంతో ప్రజల తనను ఓడించారు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి నేను ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఏ మేలు చెయ్యలేదని ఇప్పటికీ అర్థమై ఉంటుంది చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన సూపర్ 6 పథకాలలో ఈరోజు నుండి తల్లికి వందనం పథకం ద్వారా చదువుకున్న ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్ కి ఎంతమంది పిల్లలు చదువుకుంటే ఎంతమందికి 15000 రూపాయలు తల్లి అకౌంట్లో జమవుతుంది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు

## 110 మంది జాబితా సిద్ధం - ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నూతన పౌజు పింఛన్లు 110 మందికి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపీడీవో ఎంపీడీవో చిన్న రాట్నాలు మీడియా సమావేశంలో తెలియజేశారు. భర్తకు పింఛన్ వస్తు మరణించిన కుటుంబంలో భార్యకు పింఛన్ అందించేందుకు శాఖ పరంగా సర్వం సిద్ధం చేశామన్నారు.

## బతుకుబాటలో బాలకార్మికులు



**పోడూరు,జూన్ 12 (వార్తాప్రభ) :** దేశ అభివృద్ధికి అవరోధంగా తయారవుతున్న బాలకార్మిక వ్యవస్థను పారద్రోలాలని యం.ఇ.ఓ జీ.విజయ కుమార్ అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం యం.ఆర్.సి నందు ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ పేపర్ క్లిప్పింగ్ లతో రూపొందించిన 'బతుకు బాటలో బాలకార్మికులు' అనే ఆల్బమ్ ని యం.ఇ.ఓ -1 జీ.విజయ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాయం ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ దేశ అభివృద్ధికి అవరోధం అవుతుందని, బాలకార్మికులను గుర్తించి, వారికి విద్యను అందించుట ద్వారా బాలకార్మిక వ్యవస్థను పారద్రోలవచ్చని అన్నారు. బాలకార్మికుల వ్యధలపై రూపొందించిన ఆల్బమ్ సమాజానికి ఉపయుక్తంగా ఉంటుందనిళ యం.ఇ.ఓ-2 జీ.వి.సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ కృషిని యం.ఇ.ఓ.లు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్దే ప్రధాన లక్ష్యం

- నియోజకవర్గ చరిత్రలోనే భారీ మెజారిటీతో గెలిచాను
- అత్యంత దారుణంగా ఓడిపోయిన వ్యక్తి జోగి రమేష్
- జోగి విమర్శలతోనే జగన్ పై పోటీ చేస్తానని ప్రకటించాను
- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,జూన్ 12 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్దే ప్రధాన లక్ష్యం అని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా మైలవరం పట్టణంలో శాసనసభ్యుని కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.ముఖ్యంగా ట్రాక్టర్ల ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భం గా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి, క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భారీ కేకు ను కట్ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మాజీమంత్రి జోగి రమేష్ చరిత్ర గురించి మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. గత ఎన్నికల్లో అత్యంత దారుణం గా ఓడిపోయిన వ్యక్తి జోగి రమేష్ అనీ, మైలవరం నియోజకవర్గ చరిత్రలోనే తాను భారీ మెజారిటీతో గెలిచానని గుర్తు చేశారు.జోగి రమేష్ పైనే ఎందు కు పోటీ చేయాలి..? ఈ ఉమ్మడి జిల్లాలోనే అత్యంత దారుణమైన ఓటమి చవిచూసిన జోగి రమేష్ పై ఎందుకు పోటీ చేయాలి.? వాళ్ల నాయకుడు జగన్మోహన్ రెడ్డిని రాజీనామా చేయమనండి. పులివెందులలో నేను పోటీ చేస్తా అని మీడియా సమక్షంలో చెప్పానని వసంత వెల్లడించారు.జోగి రమేష్ లాగా వెకిలితనంగా, అసభ్యంగా మాట్లాడటం నా నైజం కాదన్నారు. ఒక రాష్ట్ర స్థాయి నేత, మాజీ ముఖ్యమంత్రిని కించపరచాలనే ఉద్దేశం తనది కాదన్నారు. ప్రతి మాట మాట్లాడేటప్పుడు మంచి, చెడు తెలుసుకుని మాట్లాడాలన్నారు. సంస్కారవంతం గా మాట్లాడాలని ప్రతిపక్షానికి హితవు పలికారు. జోగి రమేష్ కూడా జగ్గయ్యపేట నుంచి ఇక్కడకు వచ్చాడన్నారు.ప్రజాభీష్ట పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.తల్లుల ఖాతాల్లో నేడు రూ.8,745 కోట్లు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే స్పష్టంచేశారు.దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛను కింద లబ్దిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఇదే నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు వెల్లడించారు. పి-4 కార్యక్రమంతో పేదరికం నుంచి విముక్తి లభిస్తుందన్నారు.ఇప్పటికే బుడమేరు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీఎం సహాయనిధి కింద నియోజకవర్గంలో 628 మందికి రూ.4.94 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా దక్షత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమర్థతతో రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందన్నారు.ఏడాది కాలంలో సంపదను సృష్టించి పథకాలు అమలు చేసి వృద్ధి రేటును పెంచి పేదరికం లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ , మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ చారుగుండ్ల ప్రసాద్,లంక లితీష్ జంపాల సీతారామయ్య,వుయ్యూరు వెంకట నరసింహారావు బీజేపీ నాయకులు కొల్లి నాగేశ్వరరావు,జనసేన నాయకులు శీలం బ్రహ్మయ్య,వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం

- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం
- కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ వెల్లడి



**కాకినాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తోందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో నిధులను విడుదల చేసి పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. గురువారం కాకినాడలో దేవాలయం వీధిలో ఉన్న శ్రీనివాస కళ్యాణం మండపంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి 11 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వృత్తి నిపుణుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సుకు కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు అవుతుందని ఈ కాలంలో చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టు చెప్పారు. కేంద్రంలో తొలిసారి 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం నాలుగవ స్థానం చేరడం అభినందనీయమన్నారు.18 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని, ఇంకా రోడ్డులు, జాతీయ రహదారి వంటివి నిర్మించామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి 34 లక్షల కోట్లు కేటాయించిందని అమరావతి 15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టు 12 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం 11వేల 400 కోట్లు ప్యాకేజీ కేటాయించిందని శ్రీనివాస వర్మ చెప్పారు. కాకినాడలో 78వేల ఇళ్ల నిర్మాణాలకు నిధులను అలాగే కాకినాడ స్మార్ట్ సిటీ నిమిత్తం1950 కోట్లు అందించిందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మారిందని చెప్పారు. అనంతరం ప్రభుత్వం ఏర్పడిన 11 ఏళ్లలో కార్యక్రమాలను వివరించేలా ప్రదర్శనను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, తుమ్మల పద్మజ, సాలగ్రామ లక్ష్మీప్రసన్న, వేటుకూరి సూర్యనారాయణ రాజు, రావూరి సుధా, పైడా కృష్ణ మోహన్, వెంగమాంబ శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, డివి సూర్యనారాయణ రాజు, వి ఉమామహేశ్వరి, పైడా భవన ప్రసాద్, సింగిలిదేవి సత్తిరాజు, యార్లగడ్డ రామ్ కుమార్, కె భీమ శేఖర్, కుండల సాయికుమార్, చక్కా రమేష్, దిలీప్ కుమార్ సదనాని, గౌతు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో ప్రవేశాలపై దృష్టి సారించండి - సిడిపివో కె.పుష్పలత

- ఐ సి డి యస్ మైలవరం ప్రాజెక్ట్ పరిధిలోని 243 అంగన్ వాడీ కేంద్రాలలో సాముహిక అక్షరాబ్యాసం
- మైలవరం సూరిబాబుపేట అంగన్ వాడీ కేంద్రం లో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించిన సిడిపివో





**మైలవరం,జూన్ 12 (వార్తాప్రభ) :** అంగన్ వాడీల్లో ప్రవేశాలపై దృష్టి సారించాలని ఐ సి డి యస్ మైలవరం ప్రాజెక్ట్ సిడిపివొ కె.పుష్పలత అన్నారు."మన అంగన్వాడీ పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం మైలవరం ప్రాజెక్ట్ పరిధిలోని 243 అంగన్ వాడీ కేంద్రాలలో "సాముహిక అక్షరాబ్యాసం"ఘనంగా నిర్వహించారు.మైలవరం పట్టణంలోని సూరిబాబుపేట కోడ్ నంబర్ 0613006 అంగన్ వాడీ కేంద్రం నందు 20 మంది చిన్నారులకు (క్రొత్తగా అంగన్ వాడీ కేంద్రంలో జాయిన్ అయిన పిల్లలకు), అలాగే జి.కొండూరు మండలం,వెలగలేరు సెక్టార్ పరిధిలోని కోడూరు గ్రామం కోడ్ నంబర్ 0613066 అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలకు సిడిపివొ కె.పుష్పలత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షమ శాఖ ప్రత్యేక కార్యక్రమాల కు శ్రీకారం చుట్టిందన్నారు.ఈ నెల 9 నుంచి 17 వరకు మన అంగన్వాడీ పులుస్తోంది పేరుతో ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.అంగన్వాడీ లలో ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హత ఉన్న పిల్ల లందరూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ప్రతి బిడ్డను ప్రీ స్కూల్ వైపు అంగన్వాడీ కి తీసుకు రావడం,కేంద్రాలలో పిల్లలకు పిపి 1,-పిపి 2 (PP1 - PP2) బుక్స్ ద్వారా పిల్లల్లో సమాగ్రాభివృద్ధి చెందాలని వివరించారు.తెలుగు, ఇంగ్లీషు,గణితం, మరియు యాక్టివిటీస్ ఉంటాయని తెలిపారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయ కులు స్వయంగా భోధన సామగ్రిని తయారు చేసుకొని పిల్లలకు నేర్పుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోడూరు సెక్టార్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ,స్కూల్ టీచర్లు బి.లలితా బాయి, యస్ కె మున్ని, పోషణా సఖి అరుణ మైలవరం అంగన్వాడీ కార్యకర్తలు, కోడూరు అంగన్ వాడీ కార్యకర్తలు సీతారామమ్మ, రాజకుమారి, సుధాకరి,తల్లులు పాల్గొన్నారు.

# డ్రెడ్జింగ్ చేసి కోతకు గురవుతున్న చినగొల్ల పాలెం దీవిని కాపాడండి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేదవ్యాస్ విజ్ఞప్తి.





**కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) :** కోతకు గురవుతున్న చిన గొల్లపాలెం దీవిని డ్రెడ్జింగ్ చేసి కాపాడాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ కోరారు. కోతకు గురవుతున్న చినగొల్ల పాలెం దీవిని ఆయన గ్రామస్తుల కోరిక మేరకు సందర్శించిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. 10 వేల మంది జనాభా 7 వేల మంది ఓటర్లు కలిగిన ఈ గ్రామం ఆందోళనకర పరిస్థితుల్లో ఉందని అన్నారు. ప్రజలు వేలాది ఎకరాలు కోతకు గురై ఆందోళన చెందుతున్నారని అన్నారు.ఇదే పరిస్థితి 1990 2004 లో ఎదురైనప్పుడు అప్పటి ముఖ్యమంత్రులతో మాట్లాడి తాను శాసనసభ్యునిగా ఉండగా రెండు పర్యాయాలు 7 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ చేయించామని తెలిపారు. అలాగే సముద్ర ముఖద్వారాన్ని ఓపెన్ చేయించామని అన్నారు. కోత నివారణకు గాను కట్ట వేయించినట్లు చెప్పారు నాలుగు సంవత్సరాలు పాటు డ్రెడ్జింగ్ పనులను నిర్వహించామని తెలిపారు. అనంతరం వచ్చిన శాసనసభ్యులు ఎవరూ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోలేకపోయారని చెప్పారు. ప్రస్తుతం వెయ్యి ఎకరాల వరకు కోతకు గురైందని వ్యాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సముద్రం కూడా ముందుకు చొచ్చుకు వస్తుందని అన్నారు.ఈ దీవి ప్రజల సమస్యను పరిష్కరించేందుకు డ్రెడ్జింగ్ చేయించి కట్ట వేయించవలసిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని సమస్య తీవ్రతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. తాను కూడా స్వయంగా ఈ సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్తానని వేద వ్యాసు చెప్పారు.

## జర్నలిస్టుల హౌసింగ్ పై త్వరలోనే కార్యాచరణ :చంద్రబాబు

- జర్నలిస్ట్ పిల్లల ఫీజు రాయితిపై మీ జిల్లా కల్లెక్టర్లను కలవండి:విద్యాశాఖ మంత్రి లోకేష్
- ముఖ్యమంత్రి చంద్రబాబును,మంత్రి లోక్షే ను కలసిన జర్నలిస్ట్ మిత్రులు



**విజయవాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల కు సొంత ఇంటికలను సాకారం చేసెందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.శుక్రవారం ఆయన నివాసంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం సంభ్యులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,వల్లభనేని సురేష్ లు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశ అనంతరం వారిని కలవడం జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.అనంతరం విద్యా శాఖ మంత్రి లోకేష్ ను జర్నలిస్టుల పిల్లల ఫీజు 50% మినహాయింపు పై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు. కలెక్టర్లతో మాట్లాడతనని అన్నారు. అక్కడ ఉన్న సమాచార కమీషనర్ హిమాన్ష్ శుక్ల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. అనంతరం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కైట్ ఆధ్వర్యంలో ఏపీ సెట్ పాసైన విద్యార్థులకు అవగాహన సదస్సు



**కాకినాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** కైట్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఏపీ సెట్ పాసైన విద్యార్థులకు 20 రోజుల పాటు ఇంజనీరింగ్ విద్య అభ్యాసంపై కాకినాడలో ఉన్న విక్టోరియా వాటర్ వర్ల్డ్ ఉన్న ఫాబిన్ ఫుడ్ హాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఇంటర్ పాసై ఎంసెట్లో ర్యాంక్ సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ విద్యార్థులకు ఇంజనీరింగ్ కోర్సుపై అవగాహన ఇంజనీరింగ్లో విద్యార్థులు ఏ కోర్స్ తీసుకుంటే తాము త్వరగా నిష్ణాతులవుతాము అనే దానిపై అవగాహన కల్పిస్తున్నారని అలాగే ఇంజనీరింగ్ కోర్సులో సర్టిఫికేషన్ కోర్స్ కూడా ప్రొఫెసర్ నున్న గోపి ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించే విధానాన్ని బట్టి వారికి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే విద్యార్థుల పర్సనాలిటీ డెవలప్మెంట్లో భాగంగా కోయంబత్తూర్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ సిస్టా మూర్తి హైదరాబాదు నుంచి వచ్చిన జాయ్, సత్య, విద్యార్థుల కెరియర్ డెవలప్మెంట్ గురించి అవగాహన కల్పిస్తున్నారని ఈ సదస్సుకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సుమారు 500 మంది తమ తల్లిదండ్రులతో హాజరవుతున్నారని కైట్ విద్యాసంస్థల చైర్మన్ పోతుల విశ్వం తెలిపారు.

## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం... సంఘటన స్థలంలో ఒకరు మృతి...



**కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం సంగమూడి హైస్కూల్ దగ్గరలో 216 జాతీయ రహదారిపై గురువారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మధ్యాహ్నం 12 గంటల నిమిషాల సమయంలో లోసరి వైపు నుంచి వస్తున్న లారీ విజయవాడ నుంచి వస్తున్న కారును ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న కుంపట్ల రామ్ గోపాల్ ప్రమాదం సమయంలోనే మరణించారు. అతని భార్య రీతు తీవ్రమైన గాయాలు అవ్వడం వలన అంబులెన్స్ లో భీమవరం హాస్పిటల్ కు పంపించడం జరిగింది. మృతుని కుమారుడు వేదాంత శ్రీ రామాంజనేయులు కు చిన్న చిన్న గాయాలు కాగా, కారులోనే ప్రయాణిస్తున్న కుమార్తెకు ఎటువంటి గాయాలు కాలేదు. ఈ సంఘటనపై మృతుని సోదరుడు అయినా కుంపట్ల రాంప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మే10 న గుంటూరు లో ఏ సి ఎఫ్ సంస్థ నిర్వహించిన పరీక్ష కు ప్రైజెస్ కాంట్రిబ్యూషన్ భాగంగా బి. పి మండల్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు, పెద్దలు తోట కోటేశ్వరరావు వారు ఫ్యామిలీ తరుపున 5వ ప్రైజ్ 25,000/- ను కాంట్రిబ్యూట్ చేసి ఉన్నారు. ఈ నెలలో నిర్వహించే సభలో వారి చేత ఈ ప్రైజ్ ను మెరిట్ వచ్చిన వారికి అందించడం జరుగుతుంది.

**-గుంటూరు,జూన్ 12 (వార్తాప్రభ) :**

## భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించిన జగదీశ్వర్ గౌడ్






**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ,హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్,మదీనగూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రాంతం,దత్త సాయి కాలనీలో కురిసిన భారీ వర్షానికి నీట మునిగినా ప్రాంతాలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే,డిసి మోహన్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ ఎస్సీ శంకర్ నాయక్,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,అధికారులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు.అనంతరం చందానగర్ డివిజన్ పరిధిలోని విజేత బిల్డింగ్ సెల్లార్లో వర్షపు నీరు నిలిచిపోయిందని స్థానిక డివిజన్ నాయకులు తెలియజేయడంతో ముంపు ప్రాంతం,వరద ప్రభావిత విజేత బిల్డింగ్ సెల్లార్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,స్థానిక చందానగర్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సెల్లర్లలో ఉన్న వర్షపు నీటిని పంపుల ద్వారా తోడి ప్రజలకు ఇబంధులు తలెత్తకుండా త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు అలీ,నియోజకవర్గ నాయకులు మిరియాల రాఘవరావు,ఊరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్,సాయి గౌడ్,నర్సింగ్ రావు,గౌస్,హనీఫ్,నాగ మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో దీటుగా ఫలితాలు సాధించాలి

*కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.*




**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):**రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై నిబద్ధతతో పని చేస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,శేరిలింగంపల్లి కార్పొరేటర్ సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి సురభి కాలనీలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్ లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారు మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని అందుకు తన వంతు సహకారంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో స్పోర్ట్స్ మెటీరియల్ అక్షరాల రూ. 1 లక్ష రూపాయల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ను శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం రత్న కుమారి,ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,సెంట్రల్ పార్క్ ఫేస్-2 ప్రెసిడెంట్ అరుణ,జనరల్ సెక్రటరీ వేణు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి, ఉదయకుమారి,దుర్గా భవాని, సూర్యప్రభ,వీరేశం,కేశవ రెడ్డి, ఆశ్రఫ్,మౌనిక,వనిత, విజయ, మాధవి,పూజిత,మహేశ్వరి, మల్లికాంబ,ధనలక్ష్మి,పద్మావతి,కరుణ,పద్మజ,పద్మకుమార్, విజయ,సిద్ధిరమేశ్వర్,నర్సింలు, స్థానిక మహిళలు లక్ష్మి, జయమ్మ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోలన్ హన్మంత్ రెడ్డి కి వినతిపత్రాలు అందజేసిన వివిధ కాలనీలు, బస్తీల ప్రజలు



**నిజాంపేట్ జూన్ 12 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వివిధ కాలనీలు, బస్తిల ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి విలైయింత త్వరలో పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

# సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధిగా రవీందర్ రెడ్డి!!

- డిప్యూటీ పర్సనల్ మేనేజరుగా నాగుల వేణు
- పూజా కార్యక్రమాల అనంతరం బాధ్యతల స్వీకరణ
- పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన పర్సనల్ విభాగం
- పారదర్శకంగా, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తామని హామీ





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధిగా ముప్పిడి రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజరుగా నాగుల వేణు గురువారం జిఎం కార్యాలయంలో తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పర్సనల్ విభాగం అధికారులు వీరిరువురికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ నియమ నిబంధనలకు లోబడి అత్యంత పారదర్శకంగా సేవలు అందించడానికి విశిష్టమైనటువంటి కృషి చేస్తామని తమ మనసులోని భావనలు తెలిపారు అధికారులు. ఈ కార్యక్రమములో సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, వూట్ల దేవా చారి, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరి రాజు, క్లరికల్ స్టాఫ్ నాగేశ్వర చారి, అన్వేష్, సంతోష్, శ్రీనివాస్, దివ్యా రెడ్డి, పర్సనల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలి

*- ఎమ్మెల్యే అరికపూడి గాంధీ*



**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):**బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ ఆఫ్ హైదరాబాద్ విజయలక్ష్మి,ఎం.ఈ.ఓ వెంకటయ్య తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ లను అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేట్ పాఠశాలలు గురువారం తెరచుకోనున్నాయి అని,మే నెల 9 వ తేదీన ప్రారంభమైన 'బడిబాట' కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం కొనసాగునని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడిబాట పట్టనున్నారు అని,ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభం అయిన తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫాంల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు ,రెండు జతల యూనిఫారాలు అందజేస్తున్నామని.అదేవిధంగా 1 వ తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థులకు ఉచిత వర్క్‌షీట్‌లు,పుస్తకాలు మరియు 6 వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్‌లు, పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతు పనులను దాదాపు పూర్తి చేయడం జరిగినది అని.తరగతి గదులను అలంకరించి,ప్రవేశ ద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేయడం జరిగినది అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని,సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పీఏసి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, తన వంతు కృషి,సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది అని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.సర్కారు బడులు కొత్తరూపు సంతరించుకున్నాయి అని, సకల హంగులతో సర్వాంగ సుందరంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పన లో భాగంగా వాటి రూపురేఖలే మరినాయి అని,తెలంగాణ గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని పేర్కొన్నారు.విద్యతోనే వికాసం,విద్యతోనే ఆత్మవిశ్వాసం,ప్రతి తరగతి గది, తరగని విజ్ఞాన గనిఆ నాలుగుగోడలే.. దేశ భవిష్యత్తుకు మూలస్తంభాలు.ఈ సిద్ధాంతాన్ని నమ్మడమే కాదు..అక్షరాలా ఆచరించింది అని,సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనమైనా..సర్కారు బడిలో ఇంగ్లీష్ మీడియం బోధనైనా ప్రతి ఆలోచన విప్లవాత్మకం.. ప్రతి నిర్ణయం ప్రతిష్ఠాత్మకం.. మన భావితరాలకు బంగారు బాటలేసే.ఈ మహాయజ్ఞంలో మేముసైతం అంటూ మనసుపెట్టి పనిచేస్తున్న ఉపాధ్యాయులకుక్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు,ఊట్ల కృష్ణ,గణేష్ ముదిరాజు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చాంద్ పాషా,తిరుపతి రెడ్డి,తిరుపతి,బలరాం యాదవ్,శ్రీనివాస్ చౌదరి,తిరుపతి,గణపతి,బస్వరాజ్, రవిశంకర్,నరేష్,వినయ్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ గచ్చిబౌలి డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తా.....

*పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేతో కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి*



**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 4.51 కోట్లతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ,వాటర్ పైప్ లైన్ పనుల పనులకు ఈ రోజు గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.మొదటగా ఎన్టీఆర్ నగర్ మరియు గోపనపల్లి తండా లో రూ.78.50 లక్షలతో సీసీ రోడ్లు,తాజ్ నగర్ మరియు గోపనపల్లి తండా లో రూ.73.00 లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి తండా లో రూ.90.00 లక్షలతో సీసీ రోడ్లు, నానక్ రామ్ గుడా లో గల జన చైతన్య కాలనీ లో రూ.80.00 లక్షలతో మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు,నానక్ రామ్ గుడా లో గల జన చైతన్య కాలనీ రూ.85.00 లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు,ఖజాగుడ కుమ్మరి బస్తీ లో రూ.45.00 భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ కాలనీలలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలికమైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నా అని పేర్కొన్నారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,భూగర్భ డ్రైనేజి పైప్ లైన్,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతీ కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం నరేందర్ రెడ్డి,డీఈ విశాలాక్షి,ఏ ఈ రషీద్,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుల శివ సింగ్, సీనియర్ నాయకులు రాజు, సుమన్,రమేష్,రంగస్వామి, రాజు,శ్రీను,యాదయ్య,నర్సింగ్ రావు,అరుణ్ గౌడ్,కృష్ణ,నాగరాజు,వేణు,వెంకటేష్,భారతి బై,నిర్మల,గోపాల్,శ్రీకాంత్ రెడ్డి,లోకేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు, కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# సామూహిక అక్షరాభ్యాసం

**చంద్రగిరి జూన్ 12 (వార్తాప్రభ):** : మండలంలోని చంద్రగిరి పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ వారి తల్లుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమము సూపర్వైజర్ నాగమణి మరియు అంగన్వాడి కార్యకర్తలు రాములవారి గుడి వీధి లో వున్న నాగాలమ్మ తల్లి గుడి నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధి కి అంగన్వాడీ కేంద్రాలలో పునాది వేయడం జరుగుతుంది. కావున పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఇక్కడ పిల్లలకు పోషణతో పాటు పూర్వ ప్రాథమిక విద్య ను అందిస్తారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 20 మంది పిల్లలకు పూజారి మోహన స్వామి అక్షరాభ్యాసం చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు కమల,గీత,సుభాషిణి, జయలక్ష్మి నీలమ్మ,జమున,కుసుమ శోభ, కుసుమ సుహాషిని, బిందు పాల్గొనడం జరిగినది

వార్తా ప్రభ

హైదరాబాద్

## ఆరోగ్యమే మహాభాగ్యం!!

- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- రెగ్యులరుగా హెల్త్ చెకప్ చేసుకోవాలి
- గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆరోగ్యమే మహాభాగ్యం అని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని విటల్ నగర్ ప్రాంతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఏసిపి రమేష్ మెడికల్ క్యాంపు ప్రారంభించి మాట్లాడారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని అలాగే రెగ్యులరుగా హెల్త్ చెకప్ చేసుకోవాలి అని సూచించారు. బిపి, షుగర్, క్యాన్సర్, హెచ్.బి., డెంటల్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ., ఎస్సై, డాక్టర్లు నితిన్, అఖిల, ధనుంజయ్ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన ఉత్పత్తి ముఖ్యం!!

- సేఫ్టీతో కూడిన ఉత్పాదకత పెంచాలి
- ప్రతి కార్మికుడు రక్షణ సూత్రాలు పాటించాలి
- సింగరేణి మనుగడకై కష్టించాలి
- ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)** నాణ్యతతో కూడిన ఉత్పత్తి ముఖ్యం అని సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ వివిధ సూచనలను చేశారు. ఈ మేరకు గురువారం ఏరియా పరిధిలోని వన్ ఇంక్లైన్, త్రీ ఇంక్లైన్ గనులను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...... సేఫ్టీతో కూడిన ఉత్పాదకత పెంచాలి అని తెలిపారు. ప్రతి కార్మికుడు రక్షణ సూత్రాలు పాటించాలి అని అన్నారు. సింగరేణి మనుగడకై కష్టించాలి అని కోరారు. ఇప్పటివరకు 100% ఉత్పత్తితో ముందుకు సాగుతున్న గని ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్, ఏరియా ఇంజనీర్, సేఫ్టీ ఆఫీసర్, పిట్ సెక్రటరీ, వెల్ఫేర్ ఆఫీసర్, సర్వే ఆఫీసర్, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫార్మ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న..

## నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,



**కీసర, నాగారం, జూన్ 12:(వార్తా ప్రభ)**తెలంగాణ చరిత్రలోనే మొదటిసారి స్కూల్ పున ప్రారంభోత్సవం రోజు నాడే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫార్మ్స్ పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికే దక్కింది. గురువారం నాగారం మున్సిపల్ పరిధి జిల్లా పరిషత్ హై స్కూల్లో మండల పరిషత్ స్కూల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ పున ప్రారంభోత్సవ మొదటి రోజే పుస్తకాలు మరియు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాములు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ శ్రీనివాస్ గౌడ్, షేక్ గౌస్ , స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎడిటోరియల్

## విజయవాడ నుండి న్యూయార్క్ విమానం సాధ్యమేనా?

విజయవాడ, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గాల నుండి అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభం అవుతాయని హామీ ఇచ్చినప్పటికీ ఆ వాగ్దానాలు ఇప్పట్లో కార్యరూపం దాల్చేలా కనిపించడం లేదు. ఇటీవల న్యూఢిల్లీ లో జరిగిన ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ ఎంపీలు పాల్గొన్న అనంతరం విజయవాడ-న్యూయార్క్ నేరుగా విమాన సర్వీసుపై చర్చలు మొదలయ్యాయి. అయితే, దీనిని ప్రారంభించేందుకు అధికారులు ప్రధానంగా సాధ్యత అంశంపై దృష్టి సారించారు.ప్రస్తుతం విజయవాడ నుండి న్యూఢిల్లీకి రోజుకు మూడు విమానాలు నడుస్తున్నాయి. ఒక్కో విమానంలో సుమారు 120 మంది ప్రయాణిస్తే, వారిలో 60 శాతం మంది అమెరికా సహా ఇతర విదేశాలకు వెళ్లేవారేనని విమానాశ్రయ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఒక సర్వే ప్రకారం, ప్రస్తుతం విజయవాడ-న్యూయార్క్ నేరుగా విమానం నడపడానికి అనేక అడ్డంకులు ఉన్నాయని వెల్లడైంది. ఈ అవరోధాలను తొలగించకుండా ఈ విమాన సర్వీసు సాధ్యం కాదని తేలింది. గతంలో నిర్వహించిన మరో సర్వే కూడా, విజయవాడ నుండి న్యూఢిల్లీ, చెన్నై, బెంగళూరు లేదా హైదరాబాదుకు వెళ్లే ప్రయాణికుల్లో చాలా మంది విదేశాలకు వెళ్లేవారేనని చూపింది.అయితే, నిజంగా అమెరికాకు వెళ్లే ప్రయాణికుల ఖచ్చిత సంఖ్య ఏమిటి? వారు న్యూయార్క్‌కా, చికాగోకా, లేక శాన్ ఫ్రాన్సిస్కోకా వెళ్తున్నారా? అనే అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా, వారి గమ్యస్థానం న్యూయార్క్ కాకపోయినా కూడా వారు విజయవాడ-న్యూయార్క్ విమానాన్ని ఎంచుకుంటారా? అన్నది కూడా తెలుసుకోవాలి.ఎయిర్‌లైన్స్‌కు వ్యయాన్ని తక్కువగా ఉంచేలా కనీసం 350-400 సీట్ల సామర్థ్యం ఉన్న విమానాన్ని నడపడం మాత్రమే లాభదాయకమవుతుంది. ఇంతటి భారీ ప్రయాణికుల రద్దీ విజయవాడ-న్యూయార్క్ మార్గంలో రోజువారీగా ఉందా? అన్నదీ ప్రశ్నగా మిగులుతోంది.అంతేకాకుండా, విదేశాలకు వెళ్లే ప్రయాణికులకు ఉన్న ఇతర ప్రయాణ మార్గాలను కూడా అధికారులు పరిశీలించాలి. వయబిలిటీ గ్యాప్ ఫండ్ విధానంలో విజయవాడ నుండి థాయిలాండ్, మలేషియా, శ్రీలంక వంటి దేశాలకు 120 సీట్ల విమానాలను నడిపి వాటి వాణిజ్య నిర్వహణను అధ్యయనం చేయవచ్చు. అదే విధంగా, సింగపూర్, దుబాయ్ లాంటి వాణిజ్య నగరాలకు కూడా విమాన సర్వీసులు నడిపి అంతర్జాతీయ ప్రయాణ అవసరాలపై స్పష్టత పొందవచ్చు. ఈ వివరాలు విజయవాడ-న్యూయార్క్ విమాన సర్వీసు స్థిరత్వంపై స్పష్టతనిస్తాయి.కేవలం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అనుమతి ఇస్తే సరిపోదు. విదేశీ వ్యవహారాలు, వాణిజ్య పన్నుల శాఖలతో సమన్వయం అవసరం. అప్పుడే విజయవాడ-న్యూయార్క్ విమాన సర్వీసు కార్యరూపం దాల్చుతుంది. అంతిమంగా, ఎయిర్‌లైన్ సంస్థ కూడా విజయవాడ-న్యూయార్క్ మధ్య విమానాన్ని నడిపేందుకు సిద్ధంగా ఉండాలి.ఈ అన్ని అడ్డంకులను దాటి విజయవాడ నుండి విదేశీ విమానం ఎప్పుడు ఎగిరే దశకు వస్తుందో చూడాలి. తెలంగాణ ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖకు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఇది సాధ్యమవుతుందా? అనేది కూడా ఆసక్తికరంగా మారింది.

## కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన టిడిపి నాయకులు.



**కైకలూరు జూన్ 12 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు తాలూకా ఆఫీస్ వద్ద ఎన్డీఏ కూటమి ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, కైకలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు అలాగే కైకలూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, నాలుగు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.గ్రామస్థాయి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచడం జరిగింది. అదేవిధంగా కోరుకొల్లు సెంటర్లో సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీపీ వలవల రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ నాయకులు దివంగత "సురేష్" కి "తన్నీరు" నివాళులు



**పెనుగంచిప్రోలు, జూన్ 12( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలో వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు యానాల సురేష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వారి నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు స్థానిక పార్టీ నాయకులు, పార్టీలోని వివిధ అనుబంధ విభాగా నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

# దివంగత కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తాం.

**కళ్ళే లలిత కుటుంబ సభ్యులు వెల్లడి**





**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**44నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం చేస్తున్న దివంగత కళ్ళే లలిత కుటుంబ సభ్యులు ఈ సేవలు ద్వారా లలిత ఆశయాలను ప్రజల గుండెల్లో సుస్థిర స్థానంలో ఉంచుతున్నారు.దివంగత కళ్ళే లలిత భౌతికంగా దూరమై 44నెలలు గడుస్తున్నా... ప్రతి నెల కళ్ళే జ్ఞాపకార్థం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 44నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు, వరద బాధితులకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కూటమి ప్రభుత్వం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గన్నేప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, మహిళలకు సీట్లు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గన్నె ప్రసాద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి రాక్షస పాలనను అంతమొందించి ఏడాది పూర్తయిందని, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందజేస్తుందన్నారు. ఒకటో తారీఖున 4000 రూపాయలు పెన్షన్లు, ఉద్యోగస్తులకు ఒకటో తారీఖున జీతాలు, ఉచిత గ్యాస్ సిలిండర్ లు, మెగా డీఎస్సీ, ఈరోజు తల్లికి వందనం ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.జగన్ రెడ్డి పాలనలో దోచుకోవడం, దాచుకోవడం ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు బనాయించటంతోనే పాలన సాగిందని, అమరావతి రాజధాని చంపేసి రాజధాని రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతూ భయభ్రాంతులకు గురి చేసి పాలన సాగించాడని, ఇక ఈ రాక్షస పాలన మనకు వద్దని రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలు ఏకమై 164 సీట్లు కూటమి పార్టీలకు భారీ మెజారిటీ ఇచ్చి జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అయినా జగన్ రెడ్డికి సిగ్గు లేకుండా రాజధాని మహిళలపై తన అవినీతి పుత్రిక సాక్షి ఛానల్ లో అసభ్యకర డిబేట్ లు పెట్టి విషం చిమ్ముతున్నాడని, రాష్ట్రంలోని మహిళల ఆగ్రహజ్వాలాకు గురైయ్యాడు అన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ భూస్థాపితం అవ్వక తప్పదన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, రాజధాని, పోలవరం పనులు పరుగులు తీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, నాయకులు ఎస్ఎం ఫైజాన్, పామర్తి కిషోర్ బాబు, కోడూరు ఆంజనేయ వాసు, డాక్టర్ అబ్దుల్ కలాం, జాస్తి సురేష్, బత్తుల దుర్గారావు, దేవరపల్లి ఆంజనేయులు, బోయిన్ సుబ్రహ్మణ్యం, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, కొనసాని నాగమణి, యార్లగడ్డ రమేష్, ఆర్ ప్రేమ్ చంద్, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో రోజు వైభవంగా చిట్టినగర్ నగరాల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు**





**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ చిట్టినగర్ చిట్టి తిరుపతిగా వెలుగొందుచున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం లో భాగంగా రెండో రోజు ప్రముఖులు శ్రీవారి ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పాడ్యమి గురువారం దేవాలయంలో ఉబయదాతలచే విశ్వసక్సెన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ట,బేరిపూజ,నవ కుంభ స్థాపన,ధ్వజారోహణ మరియు సంతానము లేని వారికి అర్చకులు చే గరుడప్రసాదం ఇవ్వడమైన్ది ఈ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాయింట్ సెక్రెటరీ ఎన్ సుధాకర్ రావు ,ఎండోమెంట్ అండ్ రెవెన్యూ జాయింట్ కార్యదర్శి జి రామసుబ్బయ్య , మైన్స్ జిఏడి,ఇండస్ట్రీస్ జాయింట్ సెక్రెటరీ, అలాగే విజయవాడ వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ వారు మేళ తాళాలతో పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి మెమొంటో ఇచ్చి స్వామివారి దుశ్శాలువతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యదర్శి మరు పిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు చేతులు మీదుగా సత్కరించడం జరిగింది. తదనంతరం దేవస్థానం కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదములను భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఖానస ఆగమొక్తంగా పాంచానిక దీక్షతో జరుగుచున్నవి. డాక్టర్ మరుపిళ్ల హనుమంతరావు, దేవస్థాన కార్యదర్శి, కోశాధికారి న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా , వైస్ ప్రెసిడెంట్ మరు పిల్ల సత్యనారాయణ , కామందుల నరసింహారావు , మజ్జి శ్రీనివాస్ రావు, పిల్ల విజయ్ కుమార్, ఈది ఎలా రాజారావు, తమ్మిన సూర్య కుమారి, పోతిన ధర్మ రావు , పోతిని సాంబశివరావు, రాంపిల్ల వాసు,తమ్మిన శ్రీనివాసరావు, పోట్లూరు కనక సింహాచలం . తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పోతిన శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది.

## రెడ్ క్రాస్ సభ్యుడిగా - కర్లపాటి



**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు ను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఉండే నిర్వహణ కమిటీలో తనని ఎన్నుకున్న రెడ్ క్రాస్ జీవిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ కమిటీకి చైర్మన్, వైస్ ఛైర్మన్లుగా డాక్టర్ జి.సమరం, డాక్టర్ జోషి వ్యవహరించనున్నట్లు ఆయన విలేఖరులకు తెలిపారు. జిల్లాలో ఉన్న సబ్ బ్రాంచీల అభివృద్ధి బాధ్యతను కలెక్టర్ తనకి అప్పజెప్పినట్లుగా తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అనీల్ కుమార్, ప్రముఖ అడ్వకేట్ సామినేని రాము, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ నకరికంటి జనార్ధన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గవరపు రాజా, చిన సత్యంబాబు తదితర ప్రముఖులు కర్లపాటిని అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు

**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)** పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. చిల్లకల్లు ప్రాజెక్టు గ్రేడ్ 1 సూపర్వైజర్ రజనీ జ్వాల ఆధ్వర్యంలో 12,14 వార్డుల్లోని పిల్లలకు



పలకా బలపంతో అక్షరాభ్యాసం కార్యక్రమాని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు ఫ్రీ గా స్కూల్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ 3 వ సంవత్సరం నుండి 5 సంవత్సరాల చిన్నారులకు ఆట పాటలతో విద్యాభ్యాసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందచేయడం జరుగుతుందని,ఎల్.కే.జీ,యు.కే.జీ తో పాటుగా పిల్లలకు పోషకాహారం అందిస్తారని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు యస్.లక్ష్మీ కాంతమ్మ,అనంతలక్ష్మి,దుడకా సీతామహాలక్ష్మి,షేక్ సఫియ,అంగన్వాడీ ఆయాలు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి తేదేపా ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి సందర్భంగా పశ్చిమ ప్రజలకు తీపి కబురు

**అతి త్వరలో అందుబాటులోకి సుజనా సంచార వైద్యశాలలు**




**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఎన్డీయే కూటమి తేదేపా పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎమ్మెల్యే సుజనా చౌదరి తీపి కబురు పంపారు. పేదలకు ఉచితంగా అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సుజనా చౌదరి అతి త్వరలో ప్రారంభించనున్న సుజనా ఫౌండేషన్ సంచార వైద్యశాలలను టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా పరిశీలించారు. భవానిపురం ఎన్డీఏ కార్యాలయానికి విచ్చేసిన నాగుల్ మీరా అక్కడ ఉన్న మెడికల్ బస్సులను కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. రోగులకు అందించనున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనాల్లో నిపుణులైన వైద్యులతో పాటు రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్స్ రే, 2డీ ఎకో తదితర పరీక్షలు ఉచితంగా చేయడానికి సిబ్బంది ఉంటారు. పశ్చిమ ప్రజలకు సంచార వైద్యశాలలను అతి త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారు. కూటమి నేతలు కోగంటి రామారావు, పోతిన భేసు కంటేశ్వరుడు, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) దాడి అప్పారావు, తదితరులు పరిశీలించారు.

## అన్న క్యాంటీన్ నిర్వహణపై ప్రశంసలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నా క్యాంటీన్ నిర్వహణపై అధికారులను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్.ఎం. ప్రశంచించారి గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా గాంధీనగర్, ఈట్ స్ట్రీట్, ఏలూరు రోడ్ జంక్షన్, బి ఆర్ టి ఎస్ రోడ్, ఎంజీ రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ధర్నా చౌక్ లోగల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి అన్నా క్యాంటీన్ ను చక్కగా చూస్తున్నందుకు మెచ్చుకున్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ అన్న క్యాంటీన్ల నిర్వహణ ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు.ఈట్ స్ట్రీట్ రోడ్, ఏలూరు రోడ్ జంక్షన్, ఎంజీ రోడ్డు ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలను తొలగించాలని, శాఖల సమన్వయంతో ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా వ్యర్థాలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలైన, చెట్టు వ్యర్థాలైన శాఖలలో ఒకరి కొకరు తో సమన్వయంతో పని చేయాలని అన్నారు.

## ఘనంగా పౌర్ణమి సామూహిక హారతులు



**చెరుకుపల్లి మండలం జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**-జేష్ఠ శుద్ధ పౌర్ణమి ఏరువాక పౌర్ణమి సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈదుపల్లి శివారు పుట్ట వారి పాలెం రెడ్ల పాలెం లో రామాలయాలలో ఏరువాక పౌర్ణమి రోజు పంట పొలాల్లో పనులు ప్రారంభించుకొని రైతులందరూ కూడా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని సామూహిక హారతులు సమర్పించి భజన సంకీర్తన లు చేశారు. జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దీపం పరబ్రహ్మ స్వరూపం అని సామూహిక హారతులు వల్ల సైన్స్ పరంగా కూడా వాతావరణ చెడు క్రిములు చనిపోయి వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని ఆరోగ్యపరంగా నాసికా రంధ్ర కంటి వ్యాధులు తొలుగుతాయని దృష్టి దోషములు తొలిగి స్వామి వారి అనుగ్రహం కలిగి అందరికీ శుభం కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు,ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ, మహిళా కన్వీనర్లు పిట్టు నాగమల్లేశ్వరి, ప్రభావతి, పుట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి వెంకన్న స్వామి దేవస్థానం ఈవోగా నూతక్కి



**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)** మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన సహాయ కమిషనర్/ కార్యనిర్వహణాధికారిగా నూతక్కి వెంకట సాంబశివరావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ ఆచార్యులు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ గారు సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతో బ్యాంకును మొదటి స్థానానికి తీసుకెళ్తాం...

- కే డి సి సి చైర్మన్ రఘు రామ్
- గృహ విద్య రుణాలు పెంచనున్నాం .
- పంట రుణాలను పెంచుతాం.
- డ్వాక్రా సంఘాలను ఇంకా ప్రోత్సహిస్తాం.



**మచిలీపట్నం జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలు పెంచడంతోపాటు విద్య, గృహ రుణాలను కూడా పెంచనున్నట్లు కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ నెట్టం రఘురాం తనను కలసిన విలేకరులకు చెప్పారు. ఆయన గురువారం మచిలీపట్నంలోని కేంద్ర సహకార బ్యాంకుకు విచ్చేసి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్యామ్ మనోహర్ తో పాటు పలువురు అధికారులతో బ్యాంకు అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు. ఇప్పటివరకు రైతులకు పంట రుణాలుగా 1500 కోట్లు అందించగా, రైతుల సంక్షేమం కోసం అధిక దిగుబడులను దృష్టిలో పెట్టుకొని పంట రుణాలను 2000 కోట్ల వరకు పెంచనున్నామన్నారు. తమ బ్యాంకు పరిధిలో 7,500 డ్వాక్రా సంఘాలు ఉండగా, ఈ సంఖ్యను 10వేల వరకు పెంచనున్నామన్నారు. దీనివల్ల డ్వాక్రా సంఘాలు బలోపేతం అవడమే కాకుండా ఆ సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని రఘురాం అన్నారు. డ్వాక్రా సంఘాలు సక్రమంగా రికార్డులను నిర్వహిస్తూ, బ్యాంకుకు సకాలంలో పొదుపు చేసుకున్న డబ్బును కట్టినట్లయితే అటువంటి సంఘాలను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 20 లక్షల రూపాయల వరకు రుణం అందిస్తామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విద్య, గృహ రుణాలు 75 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఈ మొత్తాన్ని 100 కోట్ల వరకు పెంచాలని నిర్ణయించామన్నారు. ఇంటి యజమానుల అవసరాలను గుర్తించి బంగారం తాకట్టు పెట్టుకొని 900 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఆ రుణాలను 1500 కోట్లకు పెంచడానికి నిర్ణయించామని నెట్టం రఘురాం చెప్పారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ జరిగిందని త్వరలో ఆ సంఘాల ద్వారా రైతులకు ఫోన్పే ద్వారా డబ్బు చెల్లింపులు ఉంటాయి. ఉద్యోగులకు ఐదు లక్షల వరకు బీమా సౌకర్యం ఉండగా దాని పదిలక్షల వరకు పెంచుతామన్నారు. కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు టర్నోవర్ ప్రస్తుతం 11,500 కోట్లు ఉందని, ఆ టర్నోవర్ ను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు 13,500 కోట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లు 3,200 కోట్లు ఉన్నాయని, ఈ డిపాజిట్లను 3,500 కోట్ల వరకు పెంచాలని నిర్ణయించామని ఆ మేరకు కృషి చేస్తామన్నారు. 75 కోట్ల లాభాల్లో ఉందని, ఈ లాభాలను 100 కోట్లకు పెంచాలని ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం బ్యాంకు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ, బ్యాంకు పురోభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటూ ముందుకెళతామన్నారు. దేశంలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మొదటి స్థానానికి తీసుకెళ్తామని నెట్టె రఘురాం అన్నారు.

## విద్యా కిట్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)**పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా కిట్ పంపిణీ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ను స్వయంగా అందించి వారికి ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారు విద్యలో మరిన్ని వనరులు అవసరమా అనే అంశంపై ఆరా తీశారు. వారి అవసరాలపై తక్షణమే స్పందిస్తూ, ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని వసతులు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మార్గదర్శనంలో ఆంధ్రప్రదేశ్‌ను నిరాక్షరాస్యత లేని రాష్ట్రంగా మార్చాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది," అని ఆయన తెలిపారు. అంతేకాక, ప్రతి పాఠశాల అవసరాలను గుర్తించి, మరింత మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ప్రభుత్వం ప్రజల సూచనలకు సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని, విద్యార్థుల ముఖాల్లో వెలుగులు కనిపించడమే ఈ కార్యక్రమ విజయాన్ని సూచిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు జూన్ 12 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, కైకలూరు 14వ వార్డు నెంబర్ షేక్ నాజర్ ఆహ్వానం మేరకు ఈరోజు కైకలూరు కొత్తపేట షాదీ ఖానా లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు"ఉమర్ – చాందిని"లను ఆశీర్వదించారు. వీరితో రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి మహమ్మద్ గాలిబ్, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, కైకలూరు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, కన్నా రమేష్, నాజర్, అలీమ్, ఖయ్యూం,సఫర్, చాందాని,అల్లావుద్దీన్,అర్ఫాషాత్ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆపరేషన్ బుడమేరును వెంటనే అమలు చేయాలి

**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)** ఆపరేషన్ బుడమేరును వెంటనే అమలు చేయాలని, బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈనెల 14వ తేదీ శనివారం 10:30 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న నిరసన దీక్షకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంఘీభావం తెలపాలని జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ మరియు పట్టణ సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కోదాడ రోడ్డు లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిరసన దీక్షకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుడమేరు ప్రారంభం నుండి వెలగలేరు రెగ్యులేటర్ పై భాగంలో నాలుగు వాగులపై నాలుగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను వెంటనే నిర్మించాలని, వెలగలేరు రెగ్యులేటర్ నుండి గుంటుపల్లి వ్యాగన్ వర్క్ షాప్ మధ్య కృష్ణా నది వరకు మరో ఛానల్ తవ్వి వరదను డైవర్షన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడ నగరంలో సహజ ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి ప్రత్యామ్నాయం చూపాలని, ఏలూరు కాలువ ఎనికెపాడు అండర్ టన్నెల్ 62 మీటర్లు వెడల్పు చేయాలని, యు.టి.ను ఆధునికరించాలని, మంతెన – కేసరిపల్లి వద్ద కూలిపోయిన వంతెనను పునర్ నిర్మించాలని, బుడమేరు ప్రారంభం నుండి సముద్రంలో కలిసేంతవరకు ఉన్న వంతెనల ఎత్తు పెంచాలని, తూములను వెడల్పు చేయాలని, రోడ్డు మార్గంలో ఉన్న చట్టాలను తొలగించి వంతెనలు నిర్మించాలని, రైతాంగానికి ఎటువంటి నష్టం జరగకుండా ముంపు నివారణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కరిసే మధు, సభ్యులు మెటికల శ్రీనివాస్ రావు,షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్డీయే కూటమి తేదేపా ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులే.... పరుగులు....

**టీడీపీ అధికార ప్రతినిధి, నాగుల్ మీరా......**
**ఎన్టీఆర్ జిల్లా బిజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్**



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా "కూటమి ఏడాది" పాలనను 175 నియోజకవర్గాల్లో రాష్ట్రస్థాయి వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. ఈ సందర్భంగా పశ్చిమ లోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం ఏడాది పాలనను వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ సీనియర్ నేత కోగంటి రామారావు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు , బీజేపీ, టీడీపీ జనసేన శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి అక్రమార్జనే ధ్యేయంగా ఐదేళ్లు పాలించిందన్నారు. వైసీపీ నీ పూర్తిస్థాయిలో మట్టి కరిపించి 164 సీట్లతో అధికారం దక్కించుకున్న కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించిందని, అదేవిధంగా అమరావతి నిర్మాణ పనులను గాడిలో పెట్టిందని ప్రధాని మోడీ చొరవతో విశాఖ ఉక్కు పరిశ్రమను కూటమి ప్రభుత్వం నిలబెట్టిందని గుర్తు చేశారు. ఆర్థిక పరిస్థితి బాలేనప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగా గురువారం నుంచి తల్లికి వందనం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని) పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు ప్రధాని మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పదంలో పరుగులు పెడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసం చేసిందన్నారు. ఏపీ లో అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం పాటుపడుతున్నారన్నారు కూటమి నేతలందరి సమన్వయంతో ఎమ్మెల్యే సుజనా చౌదరి ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మైలవరపు దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మైలవరపు కృష్ణ, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య , తిరుపతి అనూష, పీవీ చిన్న సుబ్బయ్య, మంగళపురి మహేష్, బ్రహ్మారెడ్డి,పగడాల కృష్ణ, దీటి ప్రభుదాస్, అత్తలూరి గుర్రంకొండ, పచ్చవ మల్లికార్జున, బాదర్ల శివ, గన్ను శంకర్, తమ్మిన లీలా కరుణాకర్, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి , పచ్చి పులుసు శివప్రసాద్, దాడి అప్పారావు, బెవర మురళి, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, ఎండి జాహిద్, బొమ్ము గోవింద లక్ష్మి, పోతిన భేసుకంటేశ్వరుడు , దేవిన హరిప్రసాద్, బొడ్డు నాగలక్ష్మి, మల్లెపు విజయలక్ష్మి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, ఏలూరి సాయి శరత్,బావిశెట్టి శ్రీనివాసరావు, కూరాకుల నాగ,సమ్మెట రాజా నాయుడు, వేవిన నాగరాజు, పోలవరపు దుర్గారావు సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఏడాది పాలనపై కూటమి నేతల సంబరాలు

- పాల్గొన్న టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా
- ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్




**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా భవానిపురం బ్యాంక్ సెంటర్ లో కూటమి నేతలు సంబరాలు నిర్వహించారు. 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. అభిమానులు బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటున్నారన్నారు ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని)

ఎమ్మెల్యే సుజనా చౌదరి విజయవాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు . వారి నాయకత్వంలో అభివృద్ధి , సంక్షేమం ప్రగతి పదం లో దూసుకెళ్తోందని నాగుల్ మీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షేక్ హబిబుల్లా, పల్లంటి గంగాధర్, మన్నం నారాయణరావు, గాదు గణేష్, నరసయ్య, లక్ష్మయ్య, సురభి బాలు, ముదిగొండ శివ, దీటి ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు...

## టిడిపి నాయకుడు బొర్ర పుట్టినరోజు వేడుకలు



**కంకిపాడు జూన్ 12 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ కార్యాలయం నందు కృష్ణాజిల్లా తెలుగు యువత కార్యదర్శి బొర్ర వెంకట్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎ. దనయ్య, ఎమ్మెల్యే తనయుడు బోడె వెంకట్ రామ్, మండల పార్టీ అధ్యక్షులు రవీంద్ర, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి, సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు బుర్ర వెంకట్ చేత కేక్ కటింగ్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కొండ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పులి శ్రీను, రంగారావు, వణుకూరి విక్రం, గోగినేని రమణ, కొప్పరాజు సురేష్, జయ, గుమ్మడి కిరణ్, అన్నవరపు శివపార్వతి, జనసేన పార్టీ ప్రతినిధులు పులికామేశ్వరరావు, అడపా నాగశ్రీ ఉన్నారు.

## తెరుచుకున్న విద్యాలయాలు



**అవనిగడ్డ: జూన్ 12(వార్తాప్రభ ప్రతినిధి)**వేసవి శెలవులు అనంతరం విద్యాలయాలు తెరుచుకున్నాయి. 2025 –26 విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యాలయ ఆవరణలను సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ లను స్థానిక ప్రజాప్రతినిధుల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు తల్లికి వందనం లబ్దిదారులు అర్హుల జాబితాను సచివాలయాలలో ప్రదర్శించారు.

**కూటమి శ్రేణుల విజయోత్సవ వేడుకలు.** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో కూటమి శ్రేణులు గ్రామ గ్రామాన విజయోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు అందించుకుని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆర్ఐఓ పుల్లయ్య పుట్టినరోజు సందర్భంగా ప్రేమవిందు(అన్నసంతర్పణ)



**, రెడ్డిగూడెం జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డుగూడెం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య పుట్టినరోజు సందర్భంగా రెడ్డిగూడెం "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్నసంతర్పణ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులతో మాట్లాడుతూ ఈ సీజన్ లో దోమల వలన విషజ్వరాలు, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం వీఆర్వో జానీ, ముచ్చినపల్లి వీఆర్వో విజయకుమార్, నరుకుళ్ళపాడు వీఆర్వో ఇమ్మానుయేలు, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, డైరెక్టర్ హన్న తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరిని కలిసిన బీ.సీ సంక్షేమ సంఘం నేతలు



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు తమ బృందంతో కలిశారు మే నెలలో లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే!ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి ను గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. సుజనా ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని ప్రజా సేవకు పునరంకితం కావాలనివారు ఆకాంక్షించారు. బీ. సీ సంఘం యువజన విభాగం పీసా అరుణ్ కుమార్ ( కుట్టి) బీసీ సంఘం నేతలు భాడిశ రూపేష్, పిల్లా శ్రీకాంత్, బీజేపీ నాయకులు పుల్లేటి కోటేశ్వరరావు (నాని) తదితరులు వెళ్ళారు...

## ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 48వ డివిజన్ చిట్టినగర్ కు చెందిన షేక్ హుస్సేన్( 42) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ 1 లక్ష 43 వేల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతలు బాధితుడి సోదరుడికి అందించారు త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి సోదరుడు షేక్ గౌస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు దేవిన హరిప్రసాద్, వేవిన నాగరాజు, పొట్టి శ్రీహరి,బొల్లేపల్లి కోటేశ్వరరావు, విస్సం శెట్టి లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ గుర్తు తెలియని వ్యక్తి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి

**భవానిపురం పోలీసుల విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవానిపురం పోలీసు స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకుని ప్రభుత్వం ఆసుపత్రిలో మార్చురీకి తరలించారు. పై ఫోటోలోని మగ వ్యక్తి సుమారు 50 – 60 సంవత్సరాలు వయసు ఉంటాయి. ఇతను గొల్లపూడి వెస్ట్ బైపాస్ రోడ్ లో అమరావతి వెళ్లే మార్గంలో లెఫ్ట్ సైడ్ పొలాలకి, రోడ్డుకి మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో చనిపోయి ఉండి బాగా డీకంపోజ్ అయ్యి ఉన్నదని పోలీసులు తెలిపారు. గుర్తుపట్టలేని విధంగా ఉన్నది. కావున పై ఫోటోలోని వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినను భవానిపురం పోలీస్ స్టేషన్ వారికి తెలియపర్చాలని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అనుమానస్పద స్థితిలో ఇద్దరు పిల్లలు మృతి

## మైలవరంలో చోటుచేసుకున్న హృదయ విదారక సంఘటన



**మైలవరం:జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్థిక కష్టాలు ఓ కుటుంబాన్ని చిదిమేశాయి. అప్పుల బాధలు తాళలేక ఇద్దరు పిల్లలను తండ్రి దగ్గర వదిలేసి తల్లి విదేశాలకు వెళ్ళిపోయింది. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ ఇద్దరు పిల్లలు అనుమానస్పద స్థితిలో విగత జీవులుగా కనిపించారు.ఇద్దరు పిల్లలు (అక్కాతమ్ముడు) అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణం మారుతీనగర్ లో గురువారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ రవిశంకర్ కి వేములవాడ చంద్రికతో కొన్నేళ్ల క్రితం వివాహం అయ్యింది.వీరికి ఇద్దరు సంతానం.కుమార్తె లక్ష్మీ హిరణ్య (10),కుమారుడు లీలా సాయి నృసింహ (7).రవి శంకర్ తన భార్య,ఇద్దరు పిల్లలతో కలిసి అతని తల్లిదండ్రులతో మైలవరం మారుతీనగర్ లో నివాసం ఉంటున్నారు.ఇద్దరు పిల్లల్ని జి.కొండూరు గ్రామంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో జాయిన్ చేసి అదే స్కూల్ కి సంబంధించిన హాస్టల్లో పెట్టారు.కుమార్తె లక్ష్మీ హిరణ్య 5వ తరగతి, కుమారుడు లీల సాయి 3వ తరగతి చదువుతున్నారు.వేసవి సెలవులు కావడంతో ఇద్దరు పిల్లలు ఇంటి వద్దే ఉంటున్నారు.కుటుంబ కలహాల కారణంగా రవిశంకర్ తండ్రి లక్ష్మీ పతి అతని భార్యతో కలిసి మైలవరంలోనే వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నారు.అయితే అప్పుల బాధతో రవిశంకర్ అతని భార్య తరచూ గొడవలు పడుతుండేవారని, ఈ క్రమంలో అతని భార్య చంద్రిక రెండు నెలల క్రితం తన ఇద్దరు పిల్లలను భర్త రవిశంకర్ వద్ద వదిలి భీమవరంలోని తన పుట్టింటికి వెళ్ళింది. అక్కడ నుంచి చంద్రిక విదేశాలకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.ఇద్దరు పిల్లలను పెట్టుకొని రవిశంకర్ ఆ ఇంటిలోనే ఉంటున్నాడు.అతని తండ్రి లక్ష్మీపతి(పిల్లల తాతయ్య) అప్పుడప్పుడు వచ్చి వారిని చూసి వెళ్లేవాడు. పిల్లలను చూసేందుకు తాతయ్య లక్ష్మీపతి ఇంటికి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉండటంతో తిరిగి వెళ్లిపోయేవాడు. కుమారుడికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చేది.గత నలుగురోజులుగా ఇలాగే తాళం వేసి ఉండటంతో లక్ష్మీపతి గురువారం ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంటిలో నుంచి ఎదో దుర్వాసన రావడం గమనించాడు. వెంటనే ఇంటి తలుపులు తెరిచి చుడగా మనవరాలు, మనుమడు(ఇద్దరు పిల్లలు)మృతి చెంది కనిపించారు.వెంటనే లక్ష్మీపతి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు.దీంతో ఎస్ ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.విగత జీవులుగా పడిఉన్న ఇద్దరు పిల్లల పక్కన పురుగుమందు డబ్బా ఉండటం చూసిన పోలీసులు తండ్రి రవిశంకర్ తన ఇద్దరు పిల్లలకు పురుగుమందు పట్టించి వెళ్ళిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇద్దరు పిల్లల మృతదేహాలకు పురుగులు పట్టి ఉండటంతో మూడు నాలుగు రోజుల క్రితమే పిల్లలు చనిపోయి ఉండవచ్చని ఎస్ ఐ సుధాకర్ తెలిపారు.పిల్లల మృతిపై అనుమానస్పదం కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం పిల్లల మృత దేహాలను మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిల్లల తాతయ్య లక్ష్మీపతి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గన్నవరంలో కూటమి ప్రభుత్వానికి ఏడాది..టిడిపి నేతల సంబరాలు

- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- విధ్వంసం నుండి వికాసం వైపు పరుగులు పెడుతున్న గన్నవరం నియోజకవర్గం
- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ
- ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయవాడ రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో భారీ జన సమూహం మధ్య ఈరోజు సంబరాలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి స్వర్ణయుగానికి ఏడాది ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో "సుపరిపాలనకు ఏడాది" అనే కార్యక్రమం చేపట్టి విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు సెంటర్ నుండి విజయవాడ రూరల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వయంగా బైక్ పై ప్రయాణిస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. బాణాసంచా కాలుస్తూ కూటమి పార్టీల కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, అనంతపురం అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు, చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047 గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కల అని, శక్తివంతమైన, సమగ్రమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ ను నిర్మించేందుకు రూపొందించిన ప్రణాళిక అని స్పష్టం చేశారు. ఈ దిశగా గన్నవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉత్తమ మౌలిక వసతులు కల్పించడం, నిజమైన మార్పును తీసుకురావడం పై దృష్టి పెట్టామని తెలిపారు.గన్నవరం నియోజకవర్గంలో మరో రెండు ఎస్ ఈ జెడ్ లను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. అవకాశాలను అభివృద్ధిగా మలిచేందుకు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.చంద్రబాబు నాయుడు గారి దార్శనిక నాయకత్వంలో, ప్రతి ఒక్కరి కృషి తో గన్నవరాన్ని సమగ్ర అభివృద్ధిలో ఆదర్శమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దగలమన్న నమ్మకం ఉందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో కనీసం తట్ట మట్టి వేసిన దాఖలాలు లేవని నియోజకవర్గంలోని రహదారులన్నీ గుంతలమయం చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రహదారులకు మరమత్తు పనులు చేపట్టి గుంతలు లేని రహదారులను తయారు చేశామని అన్నారు. రూ 3 వేలు గా ఉన్న సామాజిక పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి రూ 4 వేలు చేశామని, ప్రతి నెల ఒకటవ తేదీనే లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందజేస్తున్నామని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో భాగస్వాములైన ప్రజలకు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు గారు, బిజెపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఫణి కుమార్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గత ఏడాదిగా అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గురించి కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి "తల్లికి వందనం" ద్వారా రూ.15 వేలు అందజేసే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చలమల శెట్టి రమేష్ బాబు, ఫణి కుమార్, గొడ్డల్ల చిన్న రామారావు, కోనేరు సందీప్, దొంతు చిన్నా, గూడవల్లి నరసింహారావు, కోనేరు పెద్దబాబు, దయాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, బండి వెంకట్రావు (నాని), మూల్పూరి సాయి కళ్యాణి, పొదిలి లలిత, మేడేపల్లి రమ, నెక్కంటి శ్రీదేవి, బొమ్మసాని అరుణకుమారి, కానూరు యుగంధర్, నబిగాని కొండయ్య, దాసరి మహేష్, కొసరాజు సాయి, మొవ్వ వెంకటేశ్వరరావు, గంపా శ్రీనివాస్, అద్దేపల్లి సాంబశివ నాగరాజు, కొల్ల ఆనంద్, పట్టపు చంటి, కొమ్మారెడ్డి రాజేష్, కొలుసు రవీంద్రబాబు, నున్న రామకృష్ణ, అడుసుమిల్లి నవీన్, తంగిరాల శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాసరావు, కొల్లూరు చంద్రకాంత్, మొవ్వ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకమ్మ సూక్తి ముక్తావళి



మరవద్దు మరవద్దు
చేసినట్టి మేలులు
కోరవద్దు కోరవద్దు
ఎవ్వరికి ఇడుములు
చేయవద్దు చేయవద్దు
పదే పదే అప్పులు
చూడవద్దు చూడవద్దు
ఎదుటివారి తప్పులు
వేయవద్దు వేయవద్దు

ఇతరులపై నిందలు
మోయవద్దు మోయవద్దు
పరుల పాప శాపములు
అడగవద్దు అడగవద్దు
అనవసర సలహాలు
ఇవ్వవద్దు ఇవ్వవద్దు
ఉచిత వాగ్దానాలు

**గద్వాల సోమన్న**
9866414580

## చేజర్ల అంగన్వాడీలో అక్షరాభ్యాసం కార్యక్రమం



**చేజర్ల జూన్ 12 (వార్తాప్రభ)** ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ పి సునీలత ఆదేశాల మేరకు చేజర్ల మండలం చేజర్ల అంగన్వాడీ కేంద్రాల నందు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పిల్లల తల్లిదండ్రులను ప్రీస్కూల్ టీచర్లను గ్రామ పెద్దలను ఆహ్వానించి వారి చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పిల్లలకు తమ ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వేణుమాధవి దేవి జ్యోతి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు

## తొర్రూరు మండలంలో జాన్సమ్మ పల్లె బాట కార్యక్రమం



**తొర్రూరు జూన్ 12(వార్తా ప్రభ)** మండలంలోని గుడిబండ తండా పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి జీవన పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గురువారంఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పల్లెబాట కార్యక్రమంలో గ్రామస్తుల సమస్యలను నేరుగా విని, వాటికి పరిష్కార మార్గం చూపెట్టడం జరుగుతుందన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే నీటి సమస్యలు, రోడ్ల , విద్యుత్ సరఫరా లోపాలు వంటి సమస్యలు ఇప్పటికీ చాలాచోట్ల ఉన్నాయన్న విషయం పర్యటనల ద్వారా స్పష్టమైందన్నారు. ఈ సమస్యలను తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చేస్తామన్నారు.పటేల్ గూడెం గ్రామాన్ని ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఆదర్శ గ్రామంగా, తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని మా బాధ్యతగా తీసుకుని పల్లెల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు తాగునీటి సమస్య, రోడ్డు రహదారి పరిస్థితులు, పింఛన్లు, హౌసింగ్ తదితర అంశాలను గ్రామీణ ప్రజలు ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సమస్యల వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లి చర్చించి, చర్యలు తీసుకుంటామని ఝాన్సీ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు

# మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గా కనక పూడి బాబురావు




**పెనుగంచిప్రోలు, జూన్ 12 ( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల కమ్యూనిస్ట్ పార్టీ 2 వ మండల మహాసభ గురువారం పెనుగంచిప్రోలు తూర్పు బజారు లోని కర్ల లింగయ్య కళా భవన్ లో రైతు సంఘం నాయకుడు చాగంటి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ లో కమ్యూనిస్ట్ పార్టీ కార్య కర్తలు మండల కార్యవర్గ సభ్యులు గా 5 గురినీ ఎంపికాచేశారు.సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు వలంకొండ బ్రాహ్మం, మాజీ ఎంపిపి రైతు సంఘం నాయకుడు పొన్నం నరసింహ రావు, పద్మాల, వెంకటేశ్వర రావు, చాగంటి రామకృష్ణ, కనకపుడి బాబురావు, తో ఐదుగురు ఎంపిక కాగా వారిల్లో కార్యదర్శి గా తిరిగి మళ్ళీ కనకపుడి బాబూరావు ను ఏకగ్రీవంగా ఎంపికచేశారు.ఈ మండల మహాసభలో రైతుల సమస్యలపై కొన్ని విషయాలు తీర్మానం చేశారు, పోలంపల్లి ప్రాజేక్టు పనులు పూర్తి ఎంతవరకు మహాకూటమి ప్రభుత్వం పై రైతుల పోరాటం ద్వారా వత్తిడి తీసుకు రావాలని, అలాగే ప్రాజేక్టు వద్ద 35 ఎకరాల లోని రైతు లకు నష్ట పరిహారం ఇప్పించాలని, మున్నేరు తువ్వా కాలువ గండ్లు, కట్ట మై సమ్మ గండి పూడ్చి రైతు లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోనెలా తగ్గు చర్యలు తీసుకోవాలని, సమావేశం తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలోఎన్ టీ ఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి చుండూరు, సుభారావు, జగ్గయ్యపేట నియోజకవర్గం కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి అంబోజి, శివాజీ, చల్లాల, శివాజీ, పద్మాల. మునసుబ్బు, వేల్పుల. కాంతయ్య, గడ్డం. శ్రీనివాసరరావు, గండి. వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి, జిన్నా, కోలాకాని. వీరయ్య, యాటగిరి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహా కూటమి ప్రభుత్వము ఏర్పడి సంవత్సరమైన సందర్భంగా వేడుకలు.



**పెనుగంచిప్రోలు, జూన్ 12( వార్త ప్రభ)** రాష్ట్రంలో మహా కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినది ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో పాత సినిమా హాల్ సెంటర్ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం దగ్గర వేడుకలు నిర్వహించినారు ,ముందుగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి నాయకులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ తర్వాత కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లు కాకాని శ్రీనివాసరావు గజ్జి కృష్ణమూర్తి మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు కొత్తపల్లి సతీష్ చుంచు రమేష్ బాబు,నల్లపునేని కొండ,బీసీ సెల్ నాయకులు కొలిపాక బ్రహ్మం, నలమోలు శివరామకృష్ణ ప్రసాద్, నలమోల నారాయణ,ముండ్లపాడు ప్రభాకర్ రావు, రాము,స్కూల్ చైర్మన్ కంచి పోగు పుల్లారావు, బొల్లంలింగయ్య పెనుగొండ గోపాలరావు, కంభం చిరంజీవి,బొడ్డు శ్రీధర్,చింతల, పాండవులు, ముంళ్ల గిరి. రాంబాబు,కంది మల్ల, హనుమంతు రావు, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం



**కంకిపాడు జూన్ 12 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో మండల పరిషత్ కార్యాలయం నందు చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పి అనూష పాల్గొని చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి చిన్నారులకు పాఠశాల వాతావరణం అలవాటు చేయడం కోసం తప్పనిసరిగా అంగనవాడి కేంద్రాలను తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ అన్నామని, జిల్లా అంగనవాడి డ్వాక్రా ప్రధాన కార్యదర్శి అన్నవరపు శివపార్వతి, మీడియా కోఆర్డినేటర్ నీరజ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాముడూరు అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



**చేజర్ల జూన్ 12 (వార్తాప్రభ)** ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ పి సునీలత ఆదేశాల మేరకు చేజర్ల మండలం మాముడూరు అంగన్వాడి కేంద్రం నందు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పిల్లల తల్లిదండ్రులను ప్రీస్కూల్ టీచర్లను గ్రామ పెద్దలను ఆహ్వానించి వారి చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పిల్లలకు తమ ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్ కే ఇస్మాయిల్ వెంకటేశ్వర్లు అంగన్వాడీ కార్యకర్త ఆర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యరత్న డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్ జూన్ 12 (వార్తాప్రభ)** : హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ తుటే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ సత్యనారాయణ 80 వ జన్మదిన వేడుకలు అశోక చక్ర దివ్యాంగుల సంఘం లో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బషీర్బాగ్ సీసీస్ ఏసిపి కిరణ్ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సత్యనారాయణ వృత్తిరీత్యా వైద్యులు అయినప్పటికీ వివిధ రకాల సంఘ సేవ కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటారని తెలియజేశారు, ఇంత గొప్ప మహనీయుని జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు, విశిష్ట అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ...సత్యనారాయణ సార్ ని ఆయన చేస్తున్నా వైద్య సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వైద్యరత్న అవార్డు ఇచ్చి అభినందించిందని తెలియజేశారు సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక ప్రాంతంలో విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ పేదల డాక్టర్ గా పిలువబడతాడని గుర్తు చేశారు, అనంతరం సత్యనారాయణ దంపత చేతుల మీదుగా వికలాంగులు 15 మందికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఏసుబాబు ఇలాంటి కార్యక్రమం చేయడం సంతోషమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పద్మజా హాస్పిటల్ డైరెక్టర్ మధురిమ, మదర్ థెరిస్సా పౌడర్ శ్రావణ్ కుమార్, హైకోర్టు లాయర్ సంజన, భాగ్యలక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షుడు మాణిక్యాచారి, మాధవాచారి,కనుకచారి, రామాచారి, శివాజీ, కనుక చారి,మహేంద్ర ఆచార్యులు, భగవంతు చారి శ్రీనివాసచారి హనుమంత ఆచారి మనోహరాచారి, తదితరులు పాల్గొన్నారు,

## కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు బీజేపీ పార్టీ మండల స్థాయి సమావేశం.



**కైకలూరు జూన్ 12 (వార్త ప్రభ)** ఈరోజు కైకలూరు మండలం ట్రావెల్స్ బంగ్లా వద్ద ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ మండల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సూపరిపాలన వికసిత్ భారత్ 2047 అమృత కాలం దిశగా మోడీ పరిపాలన గురించి నాయకులు ఇంటింటికి ప్రచారం చెయ్యాలని నిర్ణయించారు. అలాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సూపరిపాలన మొదలయ్యి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా మరియు మన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా డా. కామినేని శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశ తీసుకువెళ్తు నేటికీ ఏడాది పూర్తైనా సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసి కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన భాజాపా శ్రేణులు మరియు ఎన్డీఏ నాయకులు.

## శేమి వృక్ష పూజ, పారువేట కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, కొండిశెట్టి, టిడిపి శ్రేణులు



**కనిగిరి జూన్ 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ముదిరాజ్, బెస్త, వాల్మీకుల ఉభయంలో భాగంగా స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మమ్మీ డాడీ సెంటర్లో అనాదిగా వస్తున్న ఆచారాలకు విలువనిస్తూ శేమీ వృక్ష పూజ, పారువేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య,కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండి శెట్టి వెంకటరమణయ్య కొండా నరసింహులు, మొబీనా మౌలాలి, నరసింగు సాంబశివరావు, పేరం రఘునాథ రెడ్డి,ఓగూరి ప్రసాద్, ఓగూరి నరసింహారావు, ఈర్ల సత్యం, వల్లంశెట్టి సుధాకర్, కటికం శివ తదితరులు పూజా కార్యక్రమం, పారువేట కార్యక్రమంలో భారీగా పాల్గొని ఉభయ దాతలను అభినందించారు.

## విమానం ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది -శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ )** అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని శాసనసభ్యులు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఇటువంటి సంఘటన జరగడం చాలా విషాదకరమని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు. గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని. వారి కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## 14న శ్రీ లక్ష్మీగణపతి హెూమం - ఇ.ఓ. వై.శ్రీనివాసరావు



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈనెల 14వ తేదీ (శనివారం) జేష్ఠ మాసం బహుళ చవితి సంకష్ట హర చతుర్థి పర్వదినం సందర్భముగా ఉదయం 10-00లకు శ్రీ స్వామి వారి ఆలయ ఆవరణలో వేదంపండితులచే శ్రీ లక్ష్మీగణపతి హెూమం పూజా కార్యక్రమము నిర్వహించనున్నట్లు ఇ.ఓ. వై శ్రీనివాసరావు (వాసు) ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ యొక్క హెూమం పూజా చేయించుకో దాలచిన భక్తులు రూ. 516/-లు దేవస్థానం కార్యాలయం నందు చెల్లించి తగు రసీదు పొంది తమ యొక్క గోత్ర, నామములు నమోదు చేయించుకొని ఈ హెూమం పూజా కార్యక్రమములో పాల్గొనవలసినదిగా కోరారు. ఈ హెూమం పూజా రసీదు పొందిన దాతలకు పూజా సామాగ్రి దేవస్థానం వారే ఇచ్చేదరు మరియూ వారికీ స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రం, జాకెట్టు ఇవ్వబడును. కావున భక్తులు ఈ హెూమం పూజా కార్యక్రమము లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగోరువల్సిందిగా వాసు కోరారు.

## రక్తదానముపై అపోహలు వద్దు.. కొనకళ్ళ సీతయ్య



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ గురువారం బాపులపాడు మండలం కానుమోలు గ్రామ నివాసి సాగల బతిన్న నాంచారయ్య వయసు 65 షుగరు ఎక్కువ వలన కాలు పాదం దగ్గర వేలికి పుండు అయినది. గుడివాడ ఆరెకె హాస్పిటల్లో చెరినారు డాక్టరు పిన్నమనేని ప్రశాంత్ గారు ఆపరేషన్ చేసి వేలు తీసేయాలి ఓపాజిటివవు రక్తముకావాలి డాక్టర్ గారు చెప్పారు రెండు రోజులు రక్తము దొరక ఆపరేషన్ ఆగినది నాకు ఫోన్ చేసి వివరాలు చెప్పినారు వెంటనే మా ట్రస్టు సభ్యుడు కుంద కిరణ్ వెళ్ళి రక్తదానము చేసినారు ఆపరేషన్ అయినది పేషంటు కులాస సకాలంలో రక్త దానము చేసిన కిరణ్ ని నాంచారయ్య కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు (కిరణ్ రక్తదానము 20వ సారి) ప్రతి ఒక్కరూ రక్త దానము చేయండి ప్రాణాలు కాపాడండి అపోహలు వద్దు రక్త దానము చేయాలనుకునే వారు ఫోన్ నెంబరు అడ్రస్ మా ఫోన్ నెంబర్ 9346334954కి తెలియపరచండి.

## 2025 వ సం॥లో వాసవి క్లబ్ గుడ్లవల్లేరు నాలుగవ జత కార్నియాల సేకరణ..





**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** మరణించిన వారి కుటుంబ సభ్యులకు కార్నియాల ప్రాముఖ్యత వివరించి వారి కుటుంబ సభ్యుల అనుమతి తో వివిధ ఐ బ్యాంక్ ల వారి సహకారం తో 100జతల పైగా కార్నియాల సేకరించి ఎంతో మంది జీవితాల లో వెలుగు వచ్చేలా కార్నియాల సేకరణ అనే గొప్ప కార్యక్రమం లో ఎనలేని సేవలు అందించిన ముప్పిడి సత్యనారాయణ మూర్తి గారు (74) (కైకలూరు దగ్గర గోపవరం) నిన్న రాత్రి 10గం॥లకు ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ నందు హార్ట్ ఎటాక్ తో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస రావు వారి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకుని జిల్లా జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబుకి తెలియచేయగ వారు ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాల ను సేకరించారు.

## నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఎస్ఐ



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** మచిలీపట్నం రూరల్ పెదన మండలంలో ఉన్న సెయింట్ విన్సెంట్ పల్లోటి విద్యా సంస్థలలో నిబంధనలకు పుస్తకాలు అమ్ముతున్న వారిని అడ్డుకొని మండల విద్యాశాఖ అధికారి హరనాథ్ని పిలిపించి పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేయించామని ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లోటి ప్రైవేట్ విద్యాసంస్థలో పుస్తకాల పేరుతో, యూనిఫామ్ పేరుతో, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు రూపాయలను వసూలు చేస్తున్న విద్యాసంస్థ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేసారు. పెదన మండలం లోనే కాకుండా జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా విద్యా హక్కుల చట్టానికి విరుద్ధంగా విద్యాసంస్థలో పుస్తకాల అమ్మకాలను నిర్వహిస్తున్న వాటిని గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరారు. పల్లోటి స్కూల్ యాజమాన్యం ఎస్ఎఫ్ఎస్ఐ నాయకులపై దౌర్జన్యం చేసి ఫోన్లు లాక్కున్నారని, దుర్భాషలాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఐ ఉపాధ్యక్షులు అమీర్ మరియు నాయకులు పాల్గొన్నారు.



గుడివాడ రూరల్ మం॥ బొమ్ములూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కాలము ఆయన సందర్భంగా బైక్ ర్యాలీ పెట్టిన గుత్తా శివరామకృష్ణ (చంటి) గుడ్లవల్లేరు అంగులూరు గ్రామ ప్రజలు కూడా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి.. నారా చంద్రబాబునాయుడు ఆశయాలు నెరవేరాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీతో గుడివాడ తరలివెళ్ళారు..
-గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :

## విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లు వద్దు -రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** విద్యుత్ స్మార్ట్‌మీటర్లు బిగించడాన్ని ప్రభుత్వం మానుకోవాలని, ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సామాన్యులకు పెనుభారంగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి ఆర్సిపి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ సెకీ ఒప్పందంలో అవినీతి జరిగిందని, అమెరికా ఫెడరల్ కోర్టులో కేసు నమోదు విచారణ జరుగుతున్నప్పటికీ పాలకులు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. డే ఆఫ్ టైం పద్ధతిలో గంటకు ఒక రేటును నిర్ణయించి విద్యుత్ ఛార్జీలు వసూలు చేసే విధానం వద్దని, ప్రజలను పీడించే ప్రీపెయిడ్ మీటర్లు నష్టదాయకమని అన్నారు. ప్రభుత్వం అదానీ కంపెనీతో కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రజలకు పెనుభారంగా మారే స్మార్టు మీటర్లను ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, ఎఐటియుసి పట్టణ చింతలూరి సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. కొండా, ఎం. నారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్. శివ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. సమరం, సాహితీ ప్రవంతి అధ్యక్షులు యల్. సురేంద్ర, ఉద్యోగుల రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు కె రామకృష్ణ, మోటూరు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఇమ్మడి అశోక్ కుమార్, పట్టణ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, రిటైర్డ్ టీచర్ రామకృష్ణ, ఆటోనగర్ నాయకులు కమ్మిలి పావనరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం





**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ పరిధిలోని గుడివాడ -2 సెక్టార్ లో ఎన్టీఆర్ కాలనీలో ఉన్న ఫిషర్‌మెన్ కమ్యూనిటీ హాల్ లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం 25 అంగన్‌వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం జరిపించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లులు హాజరయ్యారు. సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్లు కె. నాగ జ్యోతి, జయంతి, నసీరున్నీసా, ఏసిడిపిఓ -పద్మావతి లు హాజరయ్యి పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి పిల్లలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ వి. శ్రీనివాసరావు, టిడిపి ఇంచార్జి ద్వారక గారు, శివాలయం ఎంఎస్‌కె లు అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్‌లో.. :** గుడివాడ రూరల్ లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో అట్టహాసంగా అక్షరాభ్యాస వేడుకలు నిర్వహించారు. బిళ్ళపాడు 2 అంగన్‌వాడీ కేంద్రములో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సి.డి.పి.ఓ విజయఫ్లోరెన్స్ మాట్లాడుతూ పిల్లలకు అక్షర పరిచయం చేయడానికి మరియు వారి పాఠశాల జీవితాన్ని ప్రారంభించడానికి ఇది ఒక శుభారంభమైన వేడుకని పేర్కొన్నారు. ముఖ్యంగా అక్షరాభ్యాసం ద్వారా చిన్నారులు చదవడం, వ్రాయడం నేర్చుకుంటారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ నసీరున్నీసా, జయంతి, నాగజ్యోతి, భవాని మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతి, సుభాషిణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చొరవతో 15 ఏళ్ల తర్వాత ఆ గ్రామానికి త్రాగునీరు

● మంత్రి సుభాష్ కు జేజేలు పలికిన గ్రామస్తులు ● అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - మంత్రి సుభాష్



**కాజులూరు,జూన్ 12 (వార్తాప్రభ) :** కాజులూరు మండలం దుగ్గుదూరు శివారు పొలమూరుపాడు గ్రామ ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో తీరింది. గత 15 ఏళ్ల సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు త్రాగునీరు కోసం స్థానిక బావులు, ఆర్ ఓ ప్లాంట్ల మీద ఆధారపడి జీవిస్తున్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలతో కుయ్యేరు గ్రామం నుంచి కోలంక గ్రామపంచాయతీకి వెళ్లే త్రాగునీటిని పొలమూరుపాడు గ్రామానికి అందించడం ద్వారా ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని మంచినీటి సమస్య తీరింది. దీంతో ఆ గ్రామ ప్రజలు మంత్రి సుభాష్ కు జేజేలు పలుకుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గురువారం మంత్రి సుభాష్ ఆ గ్రామానికి వెళ్లి ఆయన చేతుల మీదుగా త్రాగునీరు సరఫరా చేసి మీకు అండగా ఉంటాను అంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామ%శీ%లో సుమారు 30 మీటర్లు రోడ్డు నిర్మాణానికి ,అలాగే లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లకుండా అడ్డగిస్తున్న ఒక రైతుపై చర్యలు తీసుకోవాలని రైతులందరూ వినతిపత్రం అందించడం ద్వారా సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు, సర్పంచి పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్ కాజులూరు కోటిపల్లి సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షులు లఖాని కృష్ణ చైతన్య,దాట్ల విజయ గోపాల రాజు నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు చిట్టి రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామీణ నీటి సరఫరా అధికారులు పాల్గొన్నారు.

## కె.వి.ఆర్ అడుగులు ఒక వినూత్న విప్లవం



**విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విద్యారంగ సేవలలో 18వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో కె వి ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత కె.వి.ఆర్ విద్యారంగంలో వినూత్న విప్లవాత్మకమైన అడుగులు వేసే లక్ష్యంగా కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ఏర్పాటు చేయటం దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు విద్యా రంగం నుండి ఉద్యోగ రంగానికి ఒక వారధిగా మారినట్లు సర్వత్రా వినిపిస్తుంది. తమ సంస్థ ద్వారా కోచింగ్ పొందిన వేలాదిమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని వారి అందరి ఆశీస్సులతో కె.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యతో పాటు మరోవైపు ఒకేషనల్ కోర్సులను కూడా అందించాలన్న ఆలోచన ఇప్పటివరకు తాము ఇస్తున్న కోర్సులకు అదనంగా ఇంటర్ విద్య నుండే పోటీ పరీక్షల్లో సుజనాత్మకతను ప్రతిభా పాటవాలను వెలిగి తీసేందుకు వైకుంఠపాళీ చిత్రపటం లో నిచ్చిన వలె ప్రతి విద్యార్థికి పరమపద సోపానంగా వెన్నుదన్నుగా ఉండే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన విద్యార్థుల కుటుంబాలను కలిసి చదువుతోపాటు ఉద్యోగం సాధించేందుకు తాము వేస్తున్నా అడుగులను తెలియజేస్తున్నామన్నారు .బడుగు బలహీన వర్గాల వారు అతి తక్కువ సమయంలో ఉద్యోగంతో జీవితంలో స్థిరపడాలని తాము కన్న కలలు సహకారం చేసుకునేందుకు ఇంటర్ విద్యతోపాటు ఒకేషనల్ కోర్సులను తమ కళాశాలలో అందిస్తున్నామని కె.వి.ఆర్ చెప్పారు. డైరింగ్ వెటర్నరీ అసిస్టెంట్ అగ్రికల్చర్ కోర్స్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ నర్సింగ్ సర్వేయర్ ఫిజియోథెరపీ తదితర కోర్సులను చదువుకుంటూనే మరోవైపు ఉద్యోగాలు సాధించేందుకు ప్రతివారం రెండు రోజులు కోచింగ్ ఇవ్వబడునని కె.వి.ఆర్ తెలిపారు. ఉన్నత చదువులతో పాటు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొందేందుకు సంపూర్ణ శిక్షణ ఇస్తూ కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల వారధి కానున్నదని వివరించారు. పదవ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులు రెండు సంవత్సరాల కాల పరిధిలో అడ్మిషన్ తీసుకొని అతి తక్కువ ఫీజులతో ప్రభుత్వ పరంగా పొందే రాయితీలతో విద్యార్థి దశ నుండే వారి జీవితాలను బంగారు బాటలలో పయనించే విధంగా అడుగులు వేయవచ్చున్నారు. పోటీ పరీక్షలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా కళాశాల చదువుతోపాటు మరోవైపు అనుభవజ్ఞులైన గెస్ట్ ఫ్యాకల్టీలసే క్లాసులు నిర్వహిస్తూ సంబంధిత పోటీ పరీక్షలకు వారి అర్హతను బట్టి మోడల్ పేపర్లు ఎగ్జామినేషన్స్ మోటివేషన్ క్లాసులు నిర్వహించేందుకు విజయవాడ అవనిగడ్డ కాకినాడ హైదరాబాద్ మొదలగు నగరాల నుండి అపార అనుభవం కలిగిన ఫ్యాకల్టీల చేత బోధనా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. 2008వ సంవత్సరంలో కె.వి.ఆర్ కోచింగ్ సెంటర్ ని ప్రారంభించి టిటిసి, టెట్, డీఎస్సీ ,కానిస్టేబుల్, సచివాలయం పోస్టులు ఏఎన్ఎం పంచాయతీ సెక్రెటరీ మహిళా పోలీస్ వెటర్నరీ అగ్రికల్చర్ తదితర పోస్టులకు తమ సెంటర్ నందు కోచింగ్ పొందిన వారు 200 మంది విద్యార్థులు తమ కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు. కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలిచి భరోసా ఇస్తున్న ఉపాధ్యాయ బృందానికి పూర్వ విద్యార్థులకు శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు స్నేహితులకు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. చదువుకునే సమయంలోనే పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. 20 25- 20 26 విద్యా సంవత్సరంలో ప్రారంభమయ్యే కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ఎదుగుదలకు ప్రతి ఒక్కరు ఆశీస్సులు అందించాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుతున్నానని ఆయన వినమ్రతతో చెప్పారు. విస్సన్నపేట రెడ్డిగూడెం ఏ కొండూరు తిరువూరు గంపలగూడెం చాట్రాయి మైలవరం శివాపురం తెలంగాణ బోర్డర్ మండలాల నుండి కూడా ఇంటర్మీడియట్ చదువుతో పాటు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి టీచింగ్ మరియు ఉద్యోగాలకు అనుభోగ్యుల చేత కోచింగ్ కాన్సెప్ట్ పట్ల ఆకర్షితులై లక్ష్యసాధనకు ముందుకు వస్తున్నారన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించాలి - టి.డి.పి.నాయకులు గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం,జూన్ 12 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరుపంచాయతీ గ్రామంలో వన్నారు హైస్కూల్ నుండి పేదాకానూరు రామాలయం వరకు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ, క్రై సంస్థ ప్రతినిధి ఎఫ్రాఎమ్ అధ్వర్యంలో బాలకార్మికుల నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు అందరూ పాఠశాలలో చేరి చదువుకోవాలని ,అయినప్పటికీ ఇంకా పలుచోట్ల 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లని పనిలో పెట్టుకుంటున్నారని,ఇలా చేయడం చట్ట రీత్యా నేరమని అయన అన్నారు. ఆలానే బాల్య వివాహాలు పై తల్లిదండ్రులలో అవగాహన ఉండాలని అన్నారు. ఇది మన అందరి సమిష్ట బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , బొలిశెట్టి నాని , బొమ్మిడి పేద ఏడుకొండలు , ఈవన ఏసు. బొమ్మిడి కొండలరావు , సెక్రెటరీ వెంకటేశ్వర రావు అంగన్వాడీ కార్యకర్తలు , ఆశ వర్కర్స్ , బుక్ కీపర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి..

● కార్యక్రమాల నిర్వహణకు సహకరిస్తున్న వాకర్సు మిత్రులందరికి ధన్యవాదాలు తెలిపిన క్లబ్ నిర్వాహకులు..



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ 204 జిల్లా ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు కుమారుడు లోయ రాజేష్ బాబు, అరుణల రెండవ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి వితరణతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం కెనరా బ్యాంకు చలివేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మార్చి 30వ తేదీ నుండి ఈరోజు వరకు ఈ 44 రోజులు దిగ్విజయంగా ఉచిత మజ్జిగ పంపిణి, అన్నదానం, వస్త్రదానం లు, వృద్ధులకు నెలవారి పచారి సరుకుల పంపిణీ, మెగా మెడికల్ క్యాంపులు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించామని, ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వాకర్స్ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మటి శ్రీనివాసరావు, లింగం చిట్టిబాబు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, బొప్పన కుటుంబరావు, అర్జా ప్రసాద్, కూరాకుల శ్రీవిష్ణు, కందిపల్లి సూర్యనారాయణ, వంగపండు బ్రహ్మాజీ, కూరాకుల దేవేంద్ర, మరడాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం....



**కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బంటుమిల్లి ఎంపీపీ చినబాబు పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ఐసిడిఎస్ అభివృద్ధి అధికారిని సముద్ర వేణి అలాగే సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి సర్పంచులు కారంపూడి మల్లంపూడి నాగన్న చెరువు కంచడం సాతులూరు ఆముదలపల్లి సర్పంచులు ఎంపీటీసీలు అంగన్వాడీ టీచర్స్ అలాగే పిల్లలు యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు....

## అంత అప్పుల పాలన



**తిరువూరు,జూన్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది పాలనలో ప్రజలకు అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితులు ఏర్పడ్డాయని సీ పీ యం పార్టీ ఎన్ టీ ఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ రోజు తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి అధికారంలోకి రావటానికి ముందు సూపర్ సిక్స్ పథకాలు అంటూ వాగ్దానం చేసిన దని వాటి అమలులో కూటమి ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని, పెన్షన్లు పెంపు తప్ప ఇప్పటికీ చాలా మంది పెన్షన్ ల కోసం ఎదురు చూస్తున్నారని, అన్న క్యాం టీంలు కూడా అన్ని మండలాలలో ఏర్పాటు చేయలేదు అని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కలగానే ఉందని, ప్రతి ఏటా రైతులకు 20వేలు ఆర్థిక సహాయం అందలేదు అని, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కోసం ఇస్తా నన్న నెలకు రూ 1500 ల రూపాయలు ఇవ్వలేదు అని , మహిళల ఉచిత ప్రయాణం మొదలు అవ్వలేదు అని , గిరిజనుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తామన్న గిరిజన డీఎస్సీని నిర్వహించలేదని అన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్ర లో 178 వాగ్దానాలు చేసి కేవలం 16వాగ్దానాలు మాత్రమే అమలు చేశారని విమర్శించారు.

## బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుక్స్ , యూనిఫాం, నోట్ బుక్స్ పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 12 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థుల కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు గురువారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తేవి శ్రీనివాస్ అధ్యక్షతన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి రామ్ బాలా సింగ్ ,ఎం పి పి యరగొర్ల నగేష్ ,విద్యా కమిటీ చైర్మన్ యడవల్లి శ్రీనివాస్ ,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్ ,స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ , రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, కమిటీ సభ్యులు మరియు తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమంను విజయవంతం చేశారు.

